www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 13 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 17 , పేజీలు : 12 వెల:రూ.5/-

### తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం
## రైతులను పూర్తిగా నట్టేట ముంచింది.
- అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్....

**హైదరాబాద్ వెలుతురు జూన్ 12:**




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నట్టేట ముంచిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడిన ముఖ్యాంశాలు:

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం




### టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
### విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
### మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
### ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా





**గాంధీనగర్,జూన్12( వెలుతురు):**
మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది.





విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలా నికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.

### భారీ వర్షాలు వరదలపై
## అప్రమత్తంగా ఉండాలి

- వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు
- ప్రకృతి విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నత స్దాయి కమిటీ
- వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- నష్టం జరిగాక కాదు.. నష్టం జరగకముందే స్పందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్ వెలుతురు జూన్ 12:**
ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ , ఆస్థి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకొంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

గోదావరి , కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర



# కూతరు కోసం లండన్ బయలేదరిన రూపానీ

- అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత
- ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి



**గాంధీనగర్,జూన్12( వెలుతురు):**

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీస్, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు. ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యలంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు- స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

- కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా
- తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం




**న్యూఢిల్లీ,జూన్12( వెలుతురు):**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

- మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం



**అమరావతి,జూన్12( వెలుతురు):**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు-ంబాలకు, సిబ్బంది కుటు-ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు- తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు-ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు. మృతుల కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కేంద్రానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# విమనప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి

- సంతాపం తెలిపిన హరీష్ రావు

**హైదరాబాద్,జూన్12( వెలుతురు):**

అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది ఊహించలేని ఘటన అని, దేశమంతా బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయమని అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నట్టేట ముంచింది

గతంలో 10 సంవత్సరాలు టీఆర్ఎస్ పరిపాలన వల్ల రైతులు ఒకరకమైన బాధలో ఉన్నారు. ఏడాదిన్నర క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ కాలంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు మునుపటిలా కాదు – మరింత తీవ్రమయ్యాయి.గతంలో మల్కాజిగిరి ఎంపీ, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులను ఆదుకుంటామని ఘనంగా హామీలు ఇచ్చారు. "రైతులకు కష్టాలు లేకుండా చూస్తాం. రెండు లక్షల వరకు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తాం" అని చెప్పారు. అలా ఆశపడ్డ రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు. కానీ ఈరోజు పరిస్థితి ఏమిటంటే సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. మిగిలిన సగం మంది రైతులు ఇంకా రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రెండు లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు బ్యాంకులకు మొత్తం చెల్లించి రసీదు తెస్తేనే మాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఆ విషయంపై ఇప్పటివరకు ఏ స్పష్టత లేదు. ప్రభుత్వ పెద్దలు ఒకవైపు – "రుణమాఫీ పూర్తైంది, ఇక చర్చ అవసరం లేదు" అంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైంది, వ్యవసాయ పనులు మొదలయ్యాయి. రైతులు విత్తనాలు వేసే పరిస్థితి – కానీ చేతిలో పైసా లేదు. ప్రభుత్వం ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదు. రైతు బ్యాంకుకు వెళ్లితే – "నువ్వు అప్పు తీర్చలేదు. నీకు లోను ఇవ్వలేను" అని బ్యాంకర్లు తిరస్కరిస్తున్నారు. ప్రభుత్వం సహాయం చేయడం లేదు, బ్యాంకర్లు లోను ఇవ్వడం లేదు – అటువంటి పరిస్థితుల్లో రైతులు వ్యవసాయం ఎలా చేయాలి? వ్యవసాయం నెట్టుకొచ్చే పరిస్థితి లేదన్నది ఈరోజు నిజం. ప్రభుత్వం పర్యవేక్షణలో మానిటరింగ్ లేదు – బాధ్యత తీసుకోవడం లేదు. ఎస్ఎల్బిసి (స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ) మీటింగ్ అయిన తర్వాత ఈ రాష్ట్రంలో వ్యవసాయ రుణాలుగా ఎన్ని వేల కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించబడ్డాయి? ఆ టార్గెట్ ఎంత? ఎంత వరకు అమలయ్యింది? ఎస్ఎల్బిసి సమావేశం తర్వాత జిల్లా లెవెల్లో డిఎల్బిసి (DLBC) మీటింగ్స్ జరగాలి. కానీ ఇంకా సగం జిల్లాల్లో డిఎల్బిసి మీటింగ్లు కూడా జరగలేదు.దబ్యాంకర్లతో సమన్వయం అనే దాంట్లో ఇప్పటికీ ప్రభుత్వ వైఫల్యమే కనపడుతోంది. వ్యవసాయ రుణాలు ఎంత మొత్తంలో ఇచ్చారో ఇప్పటి వరకు ప్రభుత్వానికి పూర్తి సమాచారం లేదు. ఈ రకమైన గందరగోళ పరిస్థితుల్లో రైతులు ఎలా నమ్మకంతో ఉండగలరు? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు సంతోషంగా ఉంటారని అన్న మాటలకు ఇదేనా ఉదాహరణ? నరేంద్ర మోదీ గారు దేశ ప్రధాని అయిన వెంటనే రైతుల కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అనే గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం వల్ల దేశంలోని రైతులు సంతోషంగా స్పందించారు – నష్టాల సమయంలో భరోసా అందుతుంది అనే నమ్మకంతో ఉన్నారు. కానీ గతంలో పదేళు పాలనలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే ఫసల్ బీమాలో భాగస్వామ్యం అయింది. మిగతా తొమ్మిది సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. రైతులు కట్టే ప్రీమియాన్ని ప్రభుత్వమే భరిస్తామని ప్రకటించింది. కానీ ఆ హామీ ఇప్పటికీ అమలు చేయలేదు. 2023-24 బడ్జెట్‌లో ప్రస్తావించినా, 2024-25 బడ్జెట్‌లో ఫసల్ బీమా గురించి ఒక్క మాట కూడా లేదు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా కోసం రూ.10 రూపాయలు కూడా కేటాయించలేదు. కనీసం కేంద్రం ప్రవేశపెట్టిన పథకానికి భాగస్వామ్యం అయినా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం వచ్చి ఉండేది. కానీ రాష్ట్రం మోసం చేయడంతో వేల కోట్ల నష్టాలనూ రైతులే భరించాల్సి వచ్చింది. ఇన్ని రకాలుగా రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంకా గొప్పలు చెప్పే ప్రయత్నం చేయడం విపరీతమైన ద్వంద్వనీతికి నిదర్శనం. రేవంత్ రెడ్డి గారు ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కాళేశ్వరం అవినీతిపై తీవ్రంగా విమర్శలు చేశారు. కెసిఆర్ పై సీబీఐ విచారణ జరపాలని బహిరంగంగా డిమాండ్ చేశారు. అనేకసార్లు సభలలో, మీడియా ముందూ మాట్లాడుతూ కాళేశ్వరం కరప్షన్ వెలుగులోకి రావాలంటే సీబీఐ దర్యాప్తే సరైనదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ గారు, రేవంత్ రెడ్డి గారు కలిసి కాంగ్రెస్ సభలలో కూడా కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని లేవనెత్తుతూ సీబీఐ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలోకి రాగానే సీబీఐ విచారణ చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ ఈరోజు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని పూర్తిగా మర్చిపోయింది. కేవలం కమిషన్ వేసామంటూ సమాధానాలు ఇస్తున్నారు. కేసీఆర్‌ని క్లీన్ చిట్ ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుందేమోననే అనుమానం కలుగుతోంది. అప్పట్లో రేవంత్ రెడ్డి గారు "అధికారం ఇవ్వండి, దోషులను ప్రజల ముందు నిలబెడతాం" అని చెప్పిన మాటలు ఏమయ్యాయి? ఈ ఒక్క సంవత్సరం కాలంలో ఒకరినైనా మీరు ప్రజల ముందుకు లాగారా? కాంగ్రెస్ పార్టీ దీనికి సమాధానం చెప్పాలి. గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు "నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ వచ్చాక 48 గంటలలో చర్యలు తీసుకుంటామని అన్నారు. కానీ ఆ రిపోర్ట్ వచ్చిన రెండు నెలలు దాటినా, ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు టెక్నికల్ అంశాలపై మాత్రమే విచారణ జరుగుతోందని చెబుతున్నారు. కానీ కాళేశ్వరం అవినీతి ఒక్క అంశంలో కాదు – ప్రతి అంశంలో ఉంది. మొదటి అక్షరం నుంచి చివరి పేజీ వరకు కాళేశ్వరం అవినీతి కథే. ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్లు, మోటార్ల కొనుగోలు అవకతవకలు, అవినీతి ద్వారా సంపాదించిన వేల కోట్ల రూపాయలు హవాలా మార్గం ద్వారా విదేశాలకు తరలించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇవన్నీ గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలే – ఇప్పుడు మాత్రం మౌనం వహిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో విచారణ జరగాలంటే సీబీఐకే కేసు విచారణను అప్పగించాలి. దేశంలో ఉన్న రాష్ట్ర స్థాయి విచారణ సంస్థల వల్ల వాస్తవాలు బయటకి రాకపోవచ్చని అనుమానాలున్నాయి. సీబీఐ దర్యాప్తు జరిగితేనే, అవినీతి ద్వారా వచ్చిన సొమ్ము విదేశాలకు ఎలా వెళ్ళిందన్న విషయంపై అంతర్జాతీయ సహకారంతో దర్యాప్తు చేయడం సాధ్యమవుతుంది. కాంగ్రెస్ నాయకులు విమర్శించడానికే – "బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయ్" అంటున్నారు. నిజంగా ఎవరు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేశారు అనేది మీ కాంగ్రెస్ పార్టీ చరిత్రను ఓసారి చూసి చెప్పండి. రాష్ట్రంలో, దేశంలో అధికారాన్ని బీఆర్ఎస్-కాంగ్రెస్ కలిసి పంచుకున్న చరిత్రను ప్రజలు మర్చిపోలేరు. భారతీయ జనతా పార్టీ దేశాన్ని నిక్కచ్చిగా పరిపాలిస్తున్న పార్టీ. బిజెపి రాజకీయ లాభాల కోసం తప్పు చేసిన పార్టీలతో గాని, తప్పు చేసిన ప్రతినిధులతో గాని కలవదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ – కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోంది కాబట్టి తెలంగాణ అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. లక్షల కోట్ల రూపాయలు తెలంగాణకు కేంద్రం నుంచి వస్తున్నాయని సీఎం స్పష్టం చేశారు. అదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు హైదరాబాద్‌కు వచ్చాడు అంటే అది కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే సాధ్యమైంది. కేంద్రం భయం కలిగించడం వల్లే ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో ముందడుగు పడింది. ఇలాంటి సహకారాన్ని అందిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు మాత్రం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి మీద విమర్శలు చేస్తున్నారు. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒకపక్క కేంద్రం సహకరిస్తే అభివృద్ధి సాధ్యమవుతోంది అని చెబుతారు మరోపక్క బిజెపి మంత్రులపై రాజకీయ విమర్శలు చేస్తారు. ఇది ఏ రకమైన స్టాండ్? ఈ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి గారు, బండి సంజయ్ కుమార్ గారు – అన్ని అంశాల్లో కేంద్ర నిధులు తీసుకురావడంలో శ్రమిస్తున్నారు. గ్రామాల్లో అమలవుతున్న పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కేంద్ర నిధుల మీదే ఆధారపడ్డాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా అల్లకల్లోలంగా ఉంది. రాష్ట్ర ఆర్థిక స్థితి దిగజారిపోయింది. నిజంగా కేంద్రం సహకరించకపోయుంటే వేల కోట్లు, లక్షల కోట్లు రాకపోయుంటే ఈ అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయి? కాంగ్రెస్ పార్టీ భారతీయ జనతా పార్టీ మీద విమర్శలు చేసేముందు ఒక్కసారి ఆలోచించాలి. బీజేపీ ఒక గొప్ప ఆలోచనతో ముందుకు పోతుంది – అభివృద్ధి పథంలో. బిజెపి ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేస్తుంది తర్వాత అభివృద్ధి విషయంలోనే దృష్టి పెడుతుంది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో కాదు – దేశ అభివృద్ధి కోసం మాత్రమే బిజెపి పనిచేస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీ గారు కూడా అదే ఆలోచనతో ముందుకు వెళు న్నారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి గారు, బండి సంజయ్ గారు కూడా అదే ఆలోచనతో రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ విమర్శలకే పరిమితమవుతోంది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాటల్ని, హామీలను తప్పకుండా నెరవేర్చాల్సిన బాధ్యత వహించాలి.

ప్రజల సహకారంతో, అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచి అయినా, ఆ హామీలు నెరవేర్చేవరకు బిజెపి పోరాటం చేస్తుంది. గతంలో ఎనిమిది మంది ఎంపీలు గెలిచాక రాష్ట్రంలో రెండు మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఎంత గొప్పగా సహకరిస్తున్నదో ఆ ఎన్నికల ఫలితాలు చాటిచెప్పాయి. మేధావులు ఓటేసి గెలిపించిన రెండు ఎమ్మెల్సీ విజయాలు కేంద్ర సహకారానికి నిదర్శనం. అభివృద్ధికి కేంద్రం సహకరించకపోయుంటే మేధావులు బిజెపి అభ్యర్థులను గెలిపించరని గుర్తించాలి. కేంద్రం లక్షల కోట్ల రూపాయల నిధులు ఇవ్వకపోయుంటే, ఆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి కి విజయం ఎలా వచ్చేది? కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవాలి. విమర్శలు చేసి చేతులు దులిపేసుకోవడం మా లక్ష్యం కాదు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అనేకసార్లు కేంద్రం సహకారం గురించి మాట్లాడారు. ఏ పథకంలో ఎంత నిధులు వస్తున్నాయో కాంగ్రెస్ నాయకులు లెక్కలతో చెప్పలేరా? ఏ జిల్లాలో కేంద్ర పథకాల వల్ల ఎంత అభివృద్ధి జరుగుతున్నదో వివరించలేరా? హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో వేల కోట్ల విలువైన కేంద్ర పథకాల పనులు జరుగుతున్నాయి. కిషన్ రెడ్డి గారు గత 11 ఏళ్లలో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన ప్రతి రూపాయి వివరాన్ని పుస్తక రూపంలో విడుదల చేశారు. లక్ష రూపాయల నుంచి లక్షల కోట్ల వరకు ఏ పథకానికి ఎంత కేటాయించారో వివరించారు. కాబట్టి, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి. బిజెపి మీద రాజకీయ విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని భావించడం తగదు. రానున్న ఎన్నికల్లో కర్ణాటకతో పాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్‌కు అవకాశం లేదని.. వివిధ సర్వేలు చెబుతున్నాయి. అందుకే భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్ర మోదీ గారు, కిషన్ రెడ్డి గారి మీద విమర్శలు చేయడం తగదని హెచ్చరిస్తున్నాం. విమర్శలు చేసేముందు ఆత్మపరిశీలన చేసుకోవాలి.

## భారీ వర్షాలు వరదలపై
# అప్రమత్తంగా ఉండాలి

స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమీషనర్ , అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమీషనర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ , నీటిపారుదల, ఆర్ & బి, ఆరోగ్య శాఖల కమీషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని , ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంతవరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరీవాహక ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందని ఈసారి కూడా అటువంటి పరిస్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

రెవెన్యూ విపత్తుల నిర్వహణా శాఖ మూసపద్దతికి స్వస్తి చెప్పి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు . హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ & కంట్రోల్ సెంటర్ కు, నిర్వహణ మరియు ముందస్తు హెచ్చరికల కోసం అవసరమైన యూజర్ ఐడీలను ఇవ్వాలని , గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, NDRF (అగ్నిమాపక మరియు విపత్తు నిర్వహణ శాఖ, మరియు ప్రత్యేక పోలీస్ విభాగంలోని SDRF) సహాయంతో తో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

వరద నియంత్రణ కట్టలు, చిన్న-మధ్య తరహా కాల్వలు, వర్షపు నీటి డ్రెయిన్‌లు మొదలైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రతి మండలానికి వరద ప్రతిస్పందన ప్రణాళిక సిద్ధం చేయాలి – ఇందులో ఖాళీ చేయుటకు మార్గాలు, రిలీఫ్ క్యాంపుల ప్రదేశాలు, సంప్రదించవలసిన నెంబర్లు మొదలైనవి ఉండాలన్నారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, అత్యవసర మరియు పొడి ఆహార కిట్లు ముందే సిద్ధంగా ఉంచాలి.ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ మరియు ఆరోగ్య శాఖల సామాన్యంతో పనిచేయాలని కంట్రోల్ రూములు ప్రారంభించాలని అత్యధిక ప్రమాద ప్రాంతాలలో స్థానిక రేస్క్యు బృందాలను ఏర్పాటు చేసి, వారికి ఖాళీ చేయుట, తక్షణ స్పందన చర్యలపై శిక్షణ ఇవ్వాలన్నారు.

అత్యవసర సమయాలలో, వరద భద్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టంల ద్వారా అవగాహన కల్పించాలన్నారు.మొబైల్ వైద్య బృందాలను, అవసరమైన మందులు, నీటి శుద్ధి మాత్రలు, పారిశుద్ధ్య కిట్లు వంటివి తగిన మొత్తంలో అందుబాటులో ఉంచాలన్నారు.


ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమీషనర్ హరీష్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం, ఆదిలాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల్, ములుగు, నిర్మల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

## విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి

### హుటాహుటిన అహ్మదాబాద్‌కు కేంద్రమంత్రి



అహ్మదాబాద్‌లో ఎయిరిం డియా విమానం కూలిన నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హుటాహుటిన అహ్మదాబాద్ బలయలుదే రారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని హుటాహుటిన విజయవాడ నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ ఘటనపై డీజీసీఏ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కేంద్రమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు. అహ్మదాబాద్ దుర్ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. సహాయక బృందాలు ఇప్పటికే ఘటనాస్థలిలో ఉన్నట్లు తెలిపారు. అమరావతిలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు రామ్మోహన్ వచ్చారు.

## విమాన ప్రమాదంపై మంత్రి పొంగులేటి తీవ్రదిగ్భ్రాంతి



హైదరాబాద్ వెలుతురు జూన్ 12: అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి , విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో దాదాపు 250 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారన్న సమాచారం, ఆపై ఎవరూ బ్రతికి ఉండే అవకాశం లేదంటూ అధికారుల చెప్పడం తన మనసు కలచివేసిందని ఓ ప్రకటనలో తెలిపారు. అంతేగాక ఈ ఘటనలో విమానం కూలి కొంతమంది వైద్యులు, వైద్యవిద్యార్థులు, గుజరాత్ మాజీ సిఎం విజయ్‌రూపానీ మృతికి మంత్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర ద్రిగ్బాంతి కి గురి చేసింది

- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు జూన్ 12: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ద్రిగ్బాంతి వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని, విమాన ప్రమాద ఘటన యావత్ ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని పేర్కొన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన మృతులకు సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సమయంలో ఆ కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నన్ను తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసింది ఇంత పెద్ద దుర్ఘటన జరగడం బాధాకరం అందులో ఉన్న ప్రయాణికులు, సిబ్బంది అంత సురక్షితంగా బయటపడాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
హైదరాబాద్ వెలుతురు జూన్ 12:

## విమాన ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




మునుగోడు వెలుతురు జూన్ 12: అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్? ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి విమాన ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను..



అహ్మదాబాద్ లోని మేఘాని వద్ద జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి ప్రమాద ఘటనపై బండి సంజయ్ ఆరా క్షతగాత్రులకు సహాయక చర్యలపై అధికారులను అడిగి తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్
హైదరాబాద్ వెలుతురు జూన్ 12:


## ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఘనంగా జన్మదిన వేడుకలు




హైదరాబాద్ వెలుతురు జూన్ 12: ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపారు. ప్రజలతో మమేకం అవుతూ కార్మికుల తరుపున కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవకాశం రావటం, జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి అనేకమంది కి అనేక రకాలుగా సేవచేసే అవకాశం కలగటం చాలా సంతోషంగా ఉందని, అదేవిధంగా ఈ స్థాయి కి ఎదిగించిన నా తల్లి దండ్రులకు, సహకరించిన వారికి, మా బీటీవీ ప్రతి నిధులకు, మార్కెటింగ్ టీంకు, న్యూస్ టీంకు, నా ఊపిరిని నిలుపుతున్న పంచభూతాలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంత, జిల్లా నాయకులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

హైదరాబాద్,జూన్12( వెలుతురు):




అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక
- చెంగిచెర్ల దేవుడి మాన్యాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సురేఖ
- ఎండోమెంటు ల్యాండ్లకి ఫెన్సింగ్ వేయించి పరిరక్షించాలని అధికారులకు ఆదేశం





హైదరాబాద్ వెలుతురు జూన్ 12: రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసేవారిపై పీడీ యాక్టులు పెడతామని, అసలు దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవుడి భూములు పరిరక్షించడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి దేవుడి భూములు కాపాడుతున్నట్టు సురేఖ వివరించారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.33 ఎకరాలు, సర్వే నెంబరు 33/9 లో 13 ఎకరాలు, సర్వే నెంబరు 33/10 లో 6.33 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి తదితరుల ద్వారా... సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. అప్పటి నుంచి ఈ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూమిని కాపాడుతూ వచ్చాయన్నారు. అయితే, ఈ భూములను కబ్జా చేసేందుకు కొంతమంది పని చేస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందే ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి సురేఖ హెచ్చరించారు. అయినా, భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ భూములు పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. చెంగిచెర్ల భూములు, 1976లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దేవాదాయ శాఖకు దక్కాయని గుర్తు చేశారు. అయితే, వీటిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేసి విల్లాల నిర్మాణాలు చేపడుతున్నట్టు తమకు ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మార్వోతో కలసి కొంతమంది నకిలీ సర్వే చేయించి అక్రమంగా సొంతం చేసుకునే ప్రయత్నం చేసినట్టు వివరించారు. కాగా, తాజాగా ఏడీ సర్వే చేయించగా ఈ భూములన్నీ దేవాదాయ శాఖకు చెందిన భూములుగా తేలినట్టు మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. అయితే, ఈ కబ్జా అంశం, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, జంగయ్య యాదవ్... వరంగల్ వెళ్తున్న మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ వెనువెంటనే రెవెన్యూ, దేవాదాయ, పోలీసు అధికారులను పిలిపించి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. దేవాదాయ శాఖకి చెందిన ఈ 30 ఎకరాల భూములను రక్షించి బార్ కోడ్ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### గత ప్రభుత్వంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం కొనసాగింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో ఆలయ భూములపై ఫోకస్ పెట్టింది. ఎక్కడెక్కడ భూములున్నాయో... ఎన్ని వేల ఎకరాలు ఉన్నాయో... అన్యాక్రాంతమైన జాగలెన్నో... అనే లెక్కలు తీశారు. రాష్ట్రంలో వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాలున్నట్టు ఎండోమెంట్ గుర్తించింది. అందులో 25 వేల ఎకరాలు కబ్జా అయినట్టు నిర్ధారించింది. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్టు తేలిందని దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

# సీఐఎస్ఎఫ్ "శ్రీ అన్న" విజయం

## ఆహారంలో 30 శాతం దాటిన చిరుధాన్యాల వినియోగం

హైదరాబాద్ వెలుతురు జూన్ 12: 2025, జూన్ 12: సీఏపీఎఫ్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) బలగాల ఆరోగ్యం కోసం చేపట్టిన శ్రీ అన్న కార్యక్రమంలో హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలకమైన విజయం సాధించింది. దేశవ్యాప్తంగా ఉన్న 434 యూనిట్లు, విభాగాల్లో చిరుధాన్యాల (శ్రీ అన్న) వినియోగంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించింది. సిబ్బంది, వారి కుటుంబాలు, సాధారణ ప్రజల్లో పోషకాలు నిండిన సంప్రదాయ గింజధాన్యాలను ప్రోత్సహించేందుకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమానికి సీఐఎస్ఎఫ్ కట్టుబడి ఉందని ఈ అసాధారణమైన విజయం సూచిస్తుంది.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ '2023'ను 'అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం'గా ప్రకటించడంతో ఈ విజయాన్ని చేరుకొనే ప్రయాణం మొదలైంది. ఇది భారత్ చేపడుతున్న నిరంతర ప్రయత్నాలకు నిదర్శనం. దీనికి అనుగుణంగా.. 2023-24 లో అన్ని కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు అందించే రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చాలని 04.05.2023న కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అలాగే 2024-25 నాటికి జవాన్ల ఆహారంలో చిరుధాన్యాలు 30 శాతానికి చేరుకోవాలని లక్ష్యంగా నిర్దేశించింది.

**అన్ని యూనిట్లలోనూ అనుసరించేలా రూపొందించిన బహుముఖ విధానమే సీఐఎస్ఎఫ్ విజయానికి కారణం:**

రోజువారి హాజరు, అధికార వివరణలు, సైనిక సమ్మేళనాలు ఇతర సమావేశాల ద్వారా చిరుధాన్యాల ప్రయోజనాలపై జవాన్లకు అవగాహన పెంపొందించారు. సంక్షేమ కార్యక్రమాల్లో ఇంటి భోజనంలో శ్రీ అన్న ఉపయోగించేలా కుటుంబ సభ్యులను ప్రోత్సహించారు. చిరుధాన్యాలతో చేసిన




ఆరోగ్యకరమైన వంటలు ఇప్పుడు ప్రభుత్వ కార్యక్రమాల్లో అల్పాహారాలుగా స్థానం సంపాదించుకున్నాయి.

**"శ్రీ అన్న సారథి" - పాక శాస్త్ర విప్లవం:**

చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశగా వినూత్న ప్రచారంలో భాగంగా సీఐఎస్ఎఫ్ "శ్రీ అన్న సారథి" పేరుతో ఓ ప్రత్యేక పుస్తకాన్ని విడుదల చేసింది. దీనిలో దేశం నలుమూలలకు చెందిన చిరుధాన్యాల వంటకాలు ఉన్నాయి. ఇది సేనలు చేసిన ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది. పాకశాస్త్ర నిపుణుల అభిప్రాయాన్ని, మిల్లెట్లు ఆహారంగా తీసుకుంటున్న వారి ఆరోగ్యంలో వచ్చిన మార్పులకు సంబంధించిన స్ఫూర్తిదాయక కథనాలను ఈ పుస్తకంలో ప్రచురించారు. మరింత ఎక్కువ మందికి చేరువయ్యేందుకు సీఐఎస్ఎఫ్ వెబ్‌సైట్లో డిజిటల్ వెర్షన్ అందుబాటులో ఉంది.

**శిక్షణ, అనుసరణ:**

సీఐఎస్ఎఫ్‌లో వంట చేసేవారందరికీ చిరుధాన్యాలతో రుచికరంగా వంటకాలను తయారు చేయడంలో శిక్షణ ఇచ్చారు. చిరుధాన్యాలపై అవగాహన పెంచడానికి, అపోహలను తొలగించడానికి 1,110 వర్క్‌షాపులు, వెబినార్లు నిర్వహించారు. వీటితో పాటుగా పోషకాహార నిపుణులు, వైద్యులతో 662 ఉపన్యాసాలను ఏర్పాటు చేశారు.

**"మిల్లెట్ మేళాలు"- ఆరోగ్యం:**

335 ప్రదర్శనలు లేదా మిల్లెట్ మేళాలను సీఐఎస్ఎఫ్ యూనిట్లు నిర్వహించాయి. వీటి ద్వారా ప్రజలు, సీఐఎస్ఎఫ్ కుటుంబాలకు ఆహారంలో చిరుధాన్యాలను భాగం చేసుకోవడం ఎంత సులభమో వివరించారు. ఈ మేళాలు వివిధ రకాల మిల్లెట్ ఆధారిత వంటకాలను రుచి చూసే అవకాశాన్ని ప్రజలకు కల్పించాయి. అలాగే వారి సందేహాలను నివృత్తి చేసి వాటిని ఎక్కువ మంది వినియోగించేలాప్రోత్సహించాయి.

**అందుబాటులో ఉండేలా చర్యలు:**

చిరుధాన్యాల వినియోగాన్ని పెంచడానికి వాటితో తయారు చేసిన ఉత్పత్తులను కేంద్రీయ పోలీస్ కల్యాణ్ భండార్ (సెంట్రల్ పోలీస్ వెల్ఫేర్ స్టోర్) అవుట్‌లెట్లలో అందుబాటులో ఉంచారు. "మొదటి పంటలు" లేదా "భవిష్యత్తు పంటలు" అని పిలిచే చిరుధాన్యాలు పోషకాల నిలయాలు. వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడే వీటిని పండించడానికి నీరు, ఎరువులు, పురుగుమందులు స్వల్ప మోతాదులో మాత్రమే అవసరమవుతాయి. ఇవి నీటి ఎద్దడి, పురుగులను తట్టుకుంటాయి. అయితే సరఫరాలో అస్థిరత, ప్రజల్లో అవగాహన తక్కువగా ఉండటం లాంటి సవాళ్లు వీటి వినియోగానికి అడ్డంకులుగా నిలిచాయి. వీటిని సీఐఎస్ఎఫ్ చేస్తున్న అసాధారణ ప్రయత్నాలు తొలగిస్తున్నాయి. తన సిబ్బంది, వారి కుటుంబాలకు ఈ రుచికరమైన వంటలపై అవగాహన పెంచడం ద్వారా మిల్లెట్లను ప్రోత్సహించాలన్న భారత ప్రభుత్వ ఆశయానికి సీఐఎస్ఎఫ్ సహకరిస్తోంది. అలాగే రైతులు, వినియోగ దారులు, పర్యావరణానికి లబ్ధిచేకూరుస్తోంది.నిలకడగా కొనసాగించే ప్రయత్నాలు, వినూత్న వ్యూహాలు దేశవ్యాప్తంగా ఆరోగ్యం, సుస్థిరతలో సానుకూల మార్పులు ఎలా తీసుకువస్తాయో చెప్పేందుకు స్పష్టమైన ఉదాహరణే ఈ విజయ గాథ.

## కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

- ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్



హైదరాబాద్,జూన్12( వెలుతురు): తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినే-టె-డ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు-, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరఫున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గారి విజ్ఞప్తి మేరకు తిరుపతికి ప్రత్యేక రైలు ప్రారంభం

కరీంనగర్ వెలుతురు జూన్ 12:




కరీంనగర్ నుండి తిరుపతి , తిరుపతి నుండి కరీంనగర్ కి వెళ్ళే రైలు ను నిత్యం నడిపించాలని ఇప్పటికే పలుమార్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.ఈ రైలు ద్వారా తిరుపతి వెళ్ళే ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గత నెల 22 న కరీంనగర్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభం సందర్భంగా తిరుపతి రైలు పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విజ్ఞప్తి చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించిన రైల్వే శాఖ కరీంనగర్ నుండి తిరుపతి కి వెళ్ళే రైలు సేవలను పెంచుతూ ఈరోజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ప్రత్యేక రైలు జూలై 6 నుండి జూలై మధ్య నడిపించనున్నారు. ఇది ప్రతి ఆదివారం రాత్రి 7:45 గంటలకు తిరుపతి నుండి బయలుదేరి సోమవారం ఉదయం 10:00 గంటలకు కరీంనగర్ చేరుకోనుంది. సోమవారం సాయంత్రం 5:30 కి కరీంనగర్ నుండి బయలుదేరి మంగళవారం ఉదయం 8:25 కి తిరుపతి చేరుకోనుంది.ఈ ప్రత్యేక రైలు ప్రయాణికుల రద్దీని బట్టి రెగ్యులర్ గా నడిచే అవకాశం ఉంటుంది. కరీంనగర్ నుండి తిరుపతి కి ప్రత్యేక రైలు వేసిన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రత్యేక రైలును ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

వెలుతురు ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేవ్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పొలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్టటుకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి.

# యూపిఐ పేమెంట్లపై పన్ను బాదుడు

- **దుమారం చెలరేగడంతో వెనక్కి తగ్గిన కేంద్రం**
- **భాగస్వామ్య పక్షాల ప్రభావం లేకుండా మోడీ నిర్ణయాలు**

**న్యూఢిల్లీ,జూన్12( వెలుతురు):**
మోడీ గత పదేళ్ల ప్రభుత్వానికి, ఎన్‌డిఎ పక్షాలతో మద్దతుతో నడుస్తున్న ఏడాది పాలనకు పెద్దగా తేడా కనిపించడం లేదు. తనదోవన తాను నడుస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. జూన్ 9 నాటికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. మద్దతు ఇస్తున్న ప్రధాన పార్టీల్లో టిడిపి,జెడియూ లు తమ స్వలాభం కోసం పనిచేసు కుంటున్నారు. నితీశ్ కేవలం బీహార్ వ్యవహారాలకే పరిమితం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గులవడం కోసం కేంద్రం నుంచి పనులు చేయించుకునే పనిలో పడ్డారు. అలాగే చంద్రబాబు కూడా ఎపిని పునరుద్దరించుకునే పనిలో అనేకానేక పథకాలు, నిధుల విడుదల కోసం పనిచేసుకుంటున్నారు. పోలవరం, అమరావతి, బనకచర్ల వంటి ప్రాజెక్టులను పట్టాలకెక్కించుకునే పనిలో ఉన్నారు. ఈ ఇద్దరికీ ఉమ్మడిగా దేశం గురించి ఆలోచించి మోడీని డైరెక్ట్ చేసేంతగా దృష్టి పెట్టడం లేదు. యూపిఎ పేమెంట్లపై ట్యాక్స్ విధించాలన్న దుమారం చెలరేగింది. దీనిని కేంద్రం ఖండించినా ఎక్కడో నిప్పులేనిదే పొగరాదు. దీనిపై తాత్కాలికంగా నిర్ణయం వాయిదా వేసి ఉంటారు. ఇలాంటి వాటిపైనా డబ్బులు గుంజాలనే ఆలోచనలో మోడీ ఉన్నారు. ఇప్పటివరకు యూపీఐ మీద ఎలాంటి ఛార్జీలను విధించడం లేదు. అయితే త్వరలోనే ఈ లావాదేవీలపై కూడా ఛార్జీలను వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు- వార్తలు వచ్చాయి. ఆ వార్తలను తాజాగా ఆర్థిక శాఖ ఖండించింది. డిజిటల్ లావాదేవీలను నిర్వహించడం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీరికి సహకరించేందుకు మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌లను వసూలు చేయాలని కేంద్రం ఆలోచిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కేవలం ఊహాజనితాలని, ఛార్జీలు వసూలు చేసే ఆలోచన లేదని ఆర్థిక శాఖ తెలిపింది. యూపీఐ ద్వారా 3000 రూపాయల పైచిలుకు చెల్లింపులు జరిగితే ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేస్తారని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి 2020 నుంచి జీరో ఎండీఆర్ పాలసీ అమల్లో ఉంది. ఇలాంటి వాటిపై ప్రజ్లో ఆందోళన వస్తున్నా టిడిపి లాంటి పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్‌డిఎకు





మద్దుతగా ఉన్నామన్న విషయం మరచిపోయారేమో. తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ ఇలాంటి నిర్ణయాలపై భాగస్వామ్య పక్షాలతో చర్చించడం లేదు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు కూడా వీటిని అడగడం లేదు. తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వచ్చిన నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది. అందువల్ల కేంద్రంలో కీలకంగా ఉన్నందున, ప్రజావ్యతిరేక నిర్ణయాలను అంతర్గతంగా చర్చించాలి. జిఎస్టీ వంటి బాదుళ్లపైనా చర్చించాలి. అలాగే యూపిఎ పేమెంట్లపైనా చర్చించాలి. అప్పుడే చంద్రబాబుకు విలువ పెరుగుతుంది. భాగస్వామ్య పక్షాలు పట్టుబిగిస్తేనే ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాలపై మోడీ వెనకడుగు వేస్తారు.

# రైతులకు అండగా ప్రభుత్వం

## దిగుబడులతో రైస్‌బౌల్‌గా తెలంగాణ

**హైదరాబాద్,జూన్12( వెలుతురు):**
తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్దిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న





అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

# మోగిన బడిగంటలు

- **ముగిసిన వేసవి సెలవులు**
- **తెరుచుకున్న స్కూళ్లు**

**హైదరాబాద్,జూన్12( వెలుతురు):**
బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు.





ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

**(ఆధ్యాత్మిక చింతన )**

# వివేకవంతంగా సాగాలి !

**తిరుమల,జూన్12( వెలుతురు):**
ధర్మ పక్షపాతులైన పాండవుల శక్తిని గ్రహించక, అహంకరించి దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని



మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు.

అహంకారంతో దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. అతని అహంకారమే అతడిని అంతమొందించింది. రాజ్యంమీద ఆశ అతడిని సర్వనాశనం చేసింది. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు. రాజకీయాల్లోనూ పాలకులు మన పూర్వీకులను గుర్తెరిగి పాలన సాగించాలి. ప్రజలను విస్మరించిన నాడు దుర్యోధనుడు,దశకంఠుడికి పట్టిన గతే పడుతుంది.

## హౌసింగ్ బోర్డ్ స్థలాలు అమ్మిన నిధుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కొంతైనా కేటాయించండి..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి జూన్ 12 వెలుతురు:** హౌసింగ్ బోర్డ్ లోని స్థలాలు అమ్మడం ద్వారా 142 కోట్ల రూపాయలు వచ్చాయని ఈ నిధుల్లో కనీసం కొంతైనా కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏనాడు కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగానే ముందుకు వెళ్లాం కానీ ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఏదైనా ఖాళీ స్థలం ఉంటే ప్రజలకు ఉపయోగపడే పార్కులు కానీ కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటికలు, బడులు, గుడులు, చర్చ్, మసీదు ,క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దేవారమని కానీ నేడు ప్రజల గురించి ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ధ్వజమెత్తారు. ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోవడం తప్పా ప్రజల గురించి ఆలోచన లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా హైద్రాబాద్ లో ఈ విధంగానే స్థలాలు అమ్ముకోవడం సొమ్ము చేసుకోవడం తప్పా మంచి చేయాలని ఆలోచన ఉండదని ఆనాడు కాంగ్రెస్ మంత్రి కూడా ఈ విధంగానే హౌసింగ్ బోర్డ్స్ స్థలాలు అమ్మి 3000 కోట్ల రూపాయలు సొమ్ము సేకరించారని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్థలాలన్నీ కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. మళ్లీ తిరిగి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మడం మొదలు పెట్టారని పేర్కొన్నారు.

## ప్రభుత్వం అందించిన ఉచిత యూనిఫామ్, పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జూన్ 12 వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను గురువారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి చేతులమీదుగా పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన మొదటిరోజునే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందించడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఈ ఉచిత పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత సమర్థవంతంగా అందరికీ అందుబాటులోకి తీసుకువస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఏఏపిసి చైర్మన్ లక్ష్మీ, నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, జి.గోపాల్, సత్యనారాయణ, సుధాకర్, లక్ష్మీ, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ ని కలసిన కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్



**కూకట్ పల్లి జూన్ 12 వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రిగా నియమితులైన గడ్డం వివేక్ ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సినియర్ నాయకులు శ్రీధర్ పటేల్, గణేష్ గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్నాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న అర్చనపల్లి సూర్యారావు...



**కూకట్ పల్లి జూన్ 12 వెలుతురు:** ఎల్ బి నగర్ బాలయ్య హొటల్ వద్ద డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి ఆధ్వర్యంలో డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్షణ పల్లి సూర్య రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాలలో ప్రధాని మోది చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ మెంబర్స్ ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ రాజా సదానంద, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి భానుచందర్ వర్మ, జిల్లా కౌన్సిల్ మెంబర్ పత్తి సతీష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మహిపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మనీ, నూతన డివిజన్ కమిటీ మెంబర్స్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కప్పెర రామ్, సాయి, వివిధ మోర్చాలా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలం లోని గ్రామాలలో, మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలలో తేదీ 13 నుండి 15 వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**శంకర్ పల్లి వెలుతురు జూన్ 12.**




శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో, పరిధిలోని ప్రాంతాలలో ఈనెల 13 తేదీ నుండి 15 మూడు రోజుల వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ సబ్ డివిజన్ ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ప్లాంట్ లో పనులు జరుగుతుందన్న మూడు రోజులపాటు నీరు నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు. పైప్ లైన్ లీకేజ్ ల పనులు జరుగుతున్నయని తెలిపారు. ప్రజలు మూడు రోజులపాటు త్రాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రకటనలో తెలిపారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్...



**కూకట్ పల్లి జూన్ 12 వెలుతురు:** కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని వారి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీ సోదరిమణులు సుమారు 200 మందికి కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై లబ్ధిదారులకు గురువారం కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మీడియాతో మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తన రాజకీయ గురువు తుమ్మల నాగేశ్వరరావు లకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంతమంది కాంగ్రెస్ పార్టీ అధినాయకలు తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన గత 18 నెలలుగా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు పనిచేస్తున్నారని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతోపాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఇందులో ప్రధానమైనది సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ%శీ% అనీ మూడు నెలల రేషన్ ను ఒకేసారి ముందుగా ఇవ్వడాన్ని తెలంగాణ ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, వేణు, డివిజన్ ప్రెసిడెంట్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరైన పనుల్లో జాప్యం ఎందుకు?..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి జూన్ 12 వెలుతురు:** నిధులు మంజూరైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణి తో ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు ముందుకు సాగడం లేదని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులపై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే ఫతేనగర్ డివిజన్లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భరత్ నగర్ నాళా పనులు పరిశీలించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాలా పనుల్లో జాప్యం లేకుండా ఇక్కడ కాలనీవాసులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలోనే నాలా విస్తరణ పనులు చేపట్టాలని అవసరమైతే కుడి పక్కన ఉన్న స్థలాన్ని సేకరించి పనులు చేపట్టాలి కానీ ప్రజల్ని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచనలు చేసి పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఫతేనగర్ లోని ప్రధాన సమస్య అయిన ఫ్లై ఓవర్ వద్ద పాదయాత్ర నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న ప్రజలను సమస్యలు అడుగుతూ ముందుకు సాగారు. అలాగే నిరుపేదలు ఎక్కువగా ఉండటం కారణంగా వారికి టీ.డి.ఆర్ కాకుండా మార్కెట్ వ్యాల్యూకు అధికంగా నష్టపరిహారం అందించాలని కోరారు. ఆనాడు బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఈ విధంగానే చేసామని గుర్తు చేశారు. అనంతరం ఫతేనగర్ వార్డ్ ఆఫీసు లో అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో ఏర్పరచిన సమావేశంలో పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలనగర్ ఫ్లైఓవర్ ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న ముస్లిం, హిందూ స్మశానవాటికల పనులు పూర్తి చేయాలని కోరారు. ఎక్కడెక్కడ నాళాలు, రోడ్లు మరమ్మత్తులు ఉన్నాయో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫతేనగర్ లో నిర్మించిన ఎస్ టి పి ప్లాంట్ ద్వారా నాళాలో మురికి నీరు పారకుండా మూసీ నదిలోకి మంచినీరు పోతుందని ఎస్టిపి ప్లాంట్లు కూకట్పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు మూడు పూర్తి కావచ్చాయని ఆనాడు అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవతో ఈ పనులు పూర్తి చేసుకోగలిగామని పేర్కొన్నారు. ఇలా ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగేవారని అన్నారు. నేడు నిధులు మంజూరైన అభివృద్ధికి ఆమడ దూరంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు జాప్యం చేస్తే ప్రజలకండగా నిలబడడానికి ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, అన్ని విభాగాల అధికారులు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

- టాస్క్ ఆర్.సి. మేనేజర్ జి.సాయికుమార్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 12**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా 2వ బ్యాచ్ ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని టాస్క్ ఆర్.సి. మేనేజర్ జి.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ&ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సం?ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 16వ తేదీ నుండి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9502786438 నంబర్లో, ఆన్లైన్లో https://shorturl.at/CRzqB లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సామాజిక న్యాయం అని పేరు చెప్పి ఎస్సీ,బీసీలకు ప్రాధాన్యత లేని మంత్రిత్వ శాఖలు కేటాయించడం దుర్మార్గం

- అగ్రకులాల వారికి ఏమో కీలక శాఖలా..?
- ఇదెక్కడి అన్యాయం..?
- బీసీ నేత జాజుల లింగంగౌడ్ ఆగ్రహం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 12:**



సామాజిక న్యాయం అని పేరు చెప్పి బలహీన వర్గాల వారికి ప్రాధాన్యత లేని శాఖలు,బడ్జెట్ లేని శాఖలు కేటాయించడం దుర్మార్గమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలకమైన శాఖలు,బడ్జెట్ ఎక్కువ ఉన్న శాఖలు,పరిపాలన విధమైన శాఖలు అన్ని అగ్రవర్ణాల చేతిలో పెట్టుకొని పైసా ఉండని శాఖలను వివేకు గనులు కార్మిక శాఖ,శ్రీహరి ముదిరాజ్ కు పశుసంవర్ధక మత్స్య క్రీడలు యువజన సర్వీసుల శాఖ, అట్లూరి లక్ష్మణ్ కు ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖలు ఎస్సీ,బీసీలకు కేటాయించడం న్యాయమా ?? అని సందర్భంగా ప్రశ్నిస్తా ఉన్నాం. ఇది చాలా దుర్మార్గమైన విషయం అన్నారు. కీలకమైనటువంటి హోం,మున్సిపల్, విద్యాశాఖలు సీఎం రేవంత్ రెడ్డి దగ్గర పెట్టుకొని ఏమి పనికిరాని శాఖలు ఎస్సీ,బీసీలకు కేటాయించడం ఎంతవరకు న్యాయమో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆలోచించాలి.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 12**

విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలను డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ



శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్రావు, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా అన్ని పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., ఎస్.డి.ఎఫ్. నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన అనుభవజ్ఞులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు / అధ్యాపకులతో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి మంచి భవిష్యత్ అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదాలు సహజమని, చెడు జరిగినప్పుడు మాత్రమే ప్రచారం చేయడం కాకుండా మంచి విషయాలపై విస్తృత ప్రచారం చేయాలని, విద్యార్థులను సన్మార్గం వైపు నడిపించాలని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేది, భవిష్యత్కు ఉపయోగపడేది విద్య మాత్రమేనని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం 2047 రైసింగ్ లక్ష్యంగా పని చేస్తుందని, ప్రస్తుత అంగన్వాడీ పిల్లలు 2047 నాటికి వర్కర్లు ఎదుగుతారని, వారి అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా జూనియర్ కళాశాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యను పెంపొందించి వార్షిక పరీక్షలలో ఉన్నతమైన





ఫలితాల సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళాశాల ప్రారంభానికి ముందే పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పాఠశాలలు ప్రారంభమైనందున తొలి రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ లక్షెట్టిపేటలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలు రాబోయే తరాలకు శాశ్వత చిరునామాగా నిలిచిపోతాయని, ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులతో సమానంగా గురువులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఏకైక వృత్తి ఉ పాధ్యాయ వృత్తి అని అన్నారు. విద్యార్థులు తమ ఇండ్లలో కంటే ఎక్కువ కాలం పాఠశాలలో గడుపుతారని, విద్యార్థుల జీవితాలపై ఉ పాధ్యాయుల ప్రభావం అధికంగా ఉంటుందని, వారిని సన్మార్గంలో తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులుగా అందించాలని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవన నిర్మాణం ఇంత త్వరగా పూర్తి కావడంలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించిందని, 10 నెలల కాలంలో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు అనేది పునాది వంటిదని, ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాల వంటివని, ఇక్కడ చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు విలువలు బోధించబడతాయని, సమాజ సేవ అలవడుతుందని అన్నారు. ప్రపంచంలోనే యువత అధిక మొత్తంలో ఉన్న దేశం మనదేనని, సరిగ్గా వినియోగించుకుంటే ప్రపంచంలోనే అత్యున్నత శక్తిగా ఎదుగుతామని అన్నారు. అతి తక్కువ కాలంలో పనులు చేపట్టి పూర్తి చేసిన మహా ప్రస్థానం, డా? బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ స్థాపనతో పాటు ఈ భవన నిర్మాణం నిలిచిపోతుందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో ఆలోచించి తాను చదివిన పాఠశాల, కళాశాల నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళితే ఏదైనా సాధ్యమేనని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. జిల్లాలో 283 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గత సంవత్సరం 4 వేల 800 మంది విద్యార్థులు అదనంగా విద్య అభ్యసించారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని, విద్యా రంగంలో జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 12**
భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును తహశిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నెహ్రూనగర్, గాంధీనగర్ లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం, మాట్లాడటం నేర్పించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. పిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని మార్చురీ గది నిర్మాణ పనులు సందర్శించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్, వంటశాల, గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని, సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించేలా విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మైనార్టీ, జిల్లా పరిషత్ బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల గదులు, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం...

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 12**
జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంకటరమణతో కలిసి బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలకార్మిక వ్యవస్థ పిల్లల విద్యాభ్యాసం, అభివృద్ధికి ఆటంకమని, శారీరక, మానసిక, సామాజికంగా హాని కలిగిస్తుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించాలని, బాలల హక్కులను కాపాడుతూ ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలలో కలిసి రావాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ రాష్ట్రం లోనీ అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై బీసీ నేత జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ వెలుతురు జూన్ 12:**




గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన యావత్ దేశంలోనీ ప్రజలందరి హృదయాలని కలిచివేసిందన్నారు.విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు,మెడికోలు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని,చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వం, గుజరాత్ ప్రభుత్వాన్ని లింగంగౌడ్ కోరారు.

# ఎంపి ఈటల రాజేందర్‌కి స్వాగతం పలికిన చౌటుప్పల్ బిజెపి నాయకులు



**చౌటుప్పల్ వెలుతురు జూన్ 12:**
భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు గౌరవనీయ ఈటల రాజేందర్ (ఎంపీ) నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో అమృతకాలం వికసిత భారత్, సేవా, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల మోడీ పాలనపై మేధావులతో ఇష్టాగోష్టి కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీలోని లింగోజిగూడెం చౌరస్తా దగ్గర మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నల్గొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య గారి ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ గారికి శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక శంకరయ్య జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు పిల్ల బుచ్చయ్య కడారి ఐలయ్య రాధారపు సత్తయ్య లగ్గొని పాండు తోకల సాయి కుమార్ కొండాపురం దుర్గయ్య కొండూరు దుర్గయ్య గట్టు మొగులయ్య, భూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, కాకులారం మల్లారెడ్డి చల్లమల్ల యాదిరెడ్డి మరియు బిజెపి వివిధ పదాధికారులు మిత్రులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# విద్యుద్ఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 12**
మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి బుచ్చయ్య లక్ష్మాపురం గ్రామంలో వాటర్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం మీద, విద్యుత్ తీగల మీద కూలడం వల్ల, ఆ గ్రామానికి నీటి సరఫరా చేసే మోటారు కనెక్షన్ ఆ లైనుకే ఉండడం వల్ల మంగళవారం రోజు స్కూలు భవనం, విద్యుత్ తీగల మీద పడ్డ చెట్టును కొడుతుండగా, కరెంట్ షాక్ కొట్టి అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా, ఆసుపత్రి వాళ్ళు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళమని చెప్పగా, నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడి డాక్టర్లు పరిశీలించి హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తీసుకుని పొమ్మన్నారు. కానీ సత్వర చికిత్స కోసం నల్గొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ అయ్యి చికిత్స పొందుతున్నాడు. సంఘటనకు సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం

- **ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు, ఉచిత చదువు నాణ్యమైన విద్య**
- **టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ పంపిణీ**
- **విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి.**



**మెదక్ జూన్ 12 వెలుతురు న్యూస్ :-**
రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత,పాఠశాలలో పాఠశాలల పున: ప్రారంభం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రార్ధన ఇచ్చి కోట్లాది రూపాలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, మెరుగైన విద్య అందిస్తుందని అన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉన్నదా స్థానాలకు ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని బాగా చదివి మంచి స్థానంలో ఉన్నప్పుడే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, తామున్న ప్రాంత ప్రజలు సంతోష పడతారని అన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్, ఉపాధ్యాయుల జీతాలు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్త కాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండాల ని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. సెలవు రోజుల్లోనే శుభకార్యాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు గురించి చుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని పేరెంట్స్ కు సూచించారు. బడిబాట కార్యక్రమంలో నూతన అడ్మిషన్లు బాగా పెరగాలన్నారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థిను లతో కలిసి భోజనం చేసి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, విద్యబోధన అధికారులతో కలిసి యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డివిజన్ అధికారి ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాయిగూడెం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం



**రామన్నపేట, వెలుతురు న్యూస్ జూన్ 12**
కొమ్మాయిగూడెం గ్రామాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుటకు కూలిలు గుంటలు తీయుట పనులను ఎంపీడీఓ సార్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసినారు. టార్గెట్ ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనులు చేపించాలన్నారు. ఎం పిడిఓ యాకబ్ నాయక్ వెంట ఏపీవో వెంకన్న టెక్నికల్ అసిస్టెంట్స్ ప్రవీణ్, హరికృష్ణ పంచాయతీ కార్యదర్శులు సైదిరెడ్డి, లావణ్య ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, మమత తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి.

## - మండల్ ఈగల్ సర్వీసెస్ కమిటీ అథారిటీ చైర్మన్ జి.సబిత

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 12**



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి.సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శిరీష పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మికుల పై లేబర్ డిపార్ట్మెంట్ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా రామన్నపేటలో బైక్ మెకానిక్ వద్ద పనిచేసే కళ్లెం శివాజీ అనే బాల కార్మికుని గుర్తించి వారికి యజమానించి,రూ. 20,000/-రూపాయల పెనాల్టీ వేసి ఆ డబ్బులని బాల కార్మికునికి చెక్కు ద్వారా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యంలో చదువు సరైన ఆహారం ఉన్నప్పుడే సమాజం లో బాలులు అభివృద్ధి అవుతారని ఆ విధంగా అభివృద్ధి అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భార్ సోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్, జె.ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి వెంకట్ రెడ్డి, బర్ల డేవిడ్, అడ్వకేట్స్ పాల్వంచ జగతయ్య, నోముల స్వామి, దినేష్ కుమార్, సుక్క శ్రవణ్ కుమార్, రోసీ తామస్, కోనూరు శ్రీనివాస్, గడ్డం నరసింహ, కోర్టు సూపరిండెంట్లు రాజేంద్రప్రసాద్, నరేష్ కుమార్, మధులిక, పోలీసు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రాండ్ విటారా వాహనాలకు ప్రాధాన్యత...

- **నెక్సా కంపెనీ గ్రాండ్ విటారా లాంచ్ చేసిన మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి...**



**మెదక్ జూన్ 12 వెలుతురు న్యూస్ :-**
గ్రామీణ ప్రాంతాల్లోనూ నెక్స గ్రాండ్ విటారా వాహనాలకు కొనుగోలు చేస్తున్నారని ప్రజలకు అందుబాటు ధరలోనే నాణ్యతతో కూడిన వాహనాలను నెక్ష కంపెనీ అందిస్తుందని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు... గురువారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నెక్సా గ్రాండ్ విటారా అధునాతన వాహనాన్ని ఆవిష్కరించారు.. అనంతరం కేక్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ జీకే రోశయ్య రిలేషన్షిప్ మేనేజర్ రాముని గారి తరుణ్ గౌడ్, బిజెపి నాయకులు జానకిరామ్ గౌడ్ తాటి విట్టల్, మధు తదితరులు పాల్గొన్నారు..

# పిడుగుపాటు బాధితులకు అండగా బిజెపి నేతలు...


**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 12:**
అదిలాబాద్ జిల్లా బేల మండలంలో పిడుగుపాటుతో మృతి చెందిన వారి మృతదేహాలను రిమ్స్ మార్చురీకి తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ యువ నాయకుడు పాయల్ శరత్ మృతదేహాలను పరిశీలించారు. బాధిత కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.. అనంతరం ఎమ్మెల్యే తరపున ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా పిడుగుపాటుకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను అడిగి తెలుసుకున్నారు..



# ఆరోగ్య బాగుకై అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 12:**
గురువారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుదారులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన 4.30 లక్షల రూపాయల విలువ గల మూడు ఎల్వోసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా 125 - గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ - బి ప్రాంతానికి చెందిన ఎన్.అర్జున్ కేరాఫ్ విజయ్ కుమార్ (24), 132 - జీడిమెట్ల డివిజన్ వినాయక్ నగర్ కాలనీకి చెందిన చిన్నారి పలివన్ అజీజ్ తండ్రి పలివన్ ఇస్మాయిల్ (3), దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ వార్డుకు చెందిన తిలక్ జ్యోతి తండ్రి టి. అశోక్ (30) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధులను మంజూరు చేయించి లబ్ధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య బాగుకై అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, ఇబ్రహీం బేగ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, బోయిని మహేష్, సంధ్యా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, యాదగిరి, జునైద్ తదితరులు పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...



**వెలుతురు, చారకొండ 12 జూన్ :**
చారకొండ మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన అరేకంటి బొందయ్య అనారోగ్యంతో బాధప డుతూ బుధవారం మృతి చెందా డు. ఈ విషయాన్ని ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న.. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.. తమ ట్రస్టు ద్వారా మృతుడి కుటుంబానికి 3వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, జగపతి, తిరుపతయ్య, బిక్షపతి. లింగమయ్య, నిరంజన్, ప్రశాంత్, పరుశురాము, సంజీవ, ఆంజనే యులు, మహిపతి, నాగరాజు, మల్లికార్జున్, ఆంజనేయులు తదిత రులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

# భారతీయ జనతా పార్టీ తూప్రాన్ (రూరల్) మండలం అధ్యక్షుడు పిట్ల పోచయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ



**మెదక్ జూన్ 12 వెలుతురు న్యూస్ :-**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ గారి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ తూప్రాన్ రూరల్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు మండల బి.జె.పి నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. కమిటీ మండల ఉపాధ్యక్షులు గా సీత నరేష్ యాదవ్, శేఖర్ నాయక్,ఉప్పరి నర్సింలు, దాచారం నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గా పిట్ల చంద్రశేఖర్ ముదిరాజ్, అంబటి మహేష్, కార్యదర్శులు గా తలారి నాగరాణి, తొంట సతీష్, రాందాస్, చుక్క రాము, పొగాకు శేఖర్ ఎన్నుకున్నారు. అనంతరం పిట్ల పోచయ్య ముదిరాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో బిజెపి బలపేతం అవుతుందని, మరి కొంతమంది ప్రజాప్రతినిధులు నాయకులు బిజెపి వైపు చూస్తున్నారని తొందర్లోనే పార్టీ తీర్థం తీసుకుంటారని, గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలంలో గ్రామస్థాయిలో బిజెపి మరింత ప్రతిష్టాత్మకంగా బలపేతం అవుతుందని రాబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో బిజెపి నాయకుల విజయకేతనం ఎగరడం ఖాయమని , ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం

- **చెట్లు నరికితే కటిన చర్యలు తప్పవు..**
- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జూన్ 12 వెలుతురు న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వనమహోత్సవ కార్యక్రమంగా అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మనోహరబాద్ మండల పరిధిలోని ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డీఎఫ్ఓ జోజితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగంగా కావాలని సూచించారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు , తూప్రాన్ డివిజన్ ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి, మరియు మనోహరాబాద్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి , ఎంపీడీవో మనోహరాబాద్ కృష్ణమూర్తి , ఎంపీడీవో తూప్రాన్ శేషాద్రి మనోహరాబాద్ ఎంపీ ఓ శ్రీ శ్రీనివాసరెడ్డి మనోహరాబాద్ ఏపీవో ఆదినారాయణ ,ఐటీసీ పరిశ్రమ యజమానులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రభో అసంపూర్ణంగా నిర్మాణమైన రామన్నపేట స్మశాన వాటిక



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 12**

పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటిక నిర్మాణం పేరుతో ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు చేతులు కలుపుకొని తూతు మంత్రంగా నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారు. స్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు అయిన తర్వాత స్నానం చేయడానికి నీళ్లు లేక నీటి పైపులు చెడిపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం పట్టణంలో లక్షలాది రూపాయలు వేచించి వైకుంఠధామాలను ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించిన తరుణంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో వైకుంఠధామాలను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు అసంపూర్ణంగా ఉన్న పట్టించుకునే నాధుడే లేడు ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు చూడవలసిన బాధ్యత అధికారులపై ప్రజాప్రతినిధులపై ఉంది. కానీ రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న వైకుంఠధామం నిర్మాణ విషయంలో అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గాని ఎందుకు సవితి తల్లి ప్రేమ చూపిస్తుందో, అర్థం కాని పరిస్థితి ఉందని పలువురు ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటిక ఉంది కానీ నీళ్లు లేక స్నానం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు శుభ్రంగా లేని పరిస్థితి దాపరించిందని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నాము.

## క్షౌర వృత్తిదారుల సమస్యలపై జూన్ 17న చలో ఇందిర పార్క్

- రాష్ట్ర కార్యదర్శి చేన్నారం మల్లేష్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 12**



మండల కేంద్రంలో తెలంగాణ క్షౌరవృతిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్షౌరవృతిదారులకు,ప్రభుత్వం ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని,ఎల్టి 2 కేటగిరీ నుండి ఎల్టి 4 కేటగిరిగా మార్చాలని కోరుతూ, ఈ నెల జూన్ 17న ఇంద్ర పార్క్ ముందు జరిగే ధర్నాలో క్షౌరవృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్ కోరారు.రామన్నపేట మండలంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ,వృత్తిదారులకు (సెలూన్ షాపులకు ) 200 యూనిట్లు ఉచితంగా అందించిన గత ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు పెండింగ్లో బిల్లులు చెల్లించకుండా కరెంట్ అధికారులు వృత్తిదారులను వేధిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి బిల్లులు చెల్లించాలని కోరారు.వృత్తిదారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు నిన్న క్షౌర వృత్తి దారులకు వృద్ధాప్య పించను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సంఘం నాయకులు బొడ్డు పల్లి వెంకటేశం,వేముల సైదులు, టౌన్ అధ్యక్షులు రాపర్తి గణేష్, జిల్లా నాయకులు పాల్వంచ ప్రతాప్, వేముల మల్లేష్,అశోక్,నరేష్ , రవి , తదితరుల పాల్గొన్నారు.

# 11 ఏళ్ల మోడీ పాలన భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టింది.

- **సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, సబ్ కా సాత్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా మోదీ ప్రభుత్వ 11ఏళ్ల ప్రస్థానం... దిగ్విజయ ప్రయాణం..**
- **11 ఏళ్ల అమృత కాలంలో, ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి , ప్రపంచానికి చూపించిన మోడీ... గ్లోబల్ లీడర్ గా ప్రధానికి గుర్తింపు...**
- **తెలంగాణ స్టేట్ లో ఫెయిల్యూర్ కాంగ్రెస్ గవర్నమెంట్... గత బి ఆర్ ఎస్ నేటి కాంగ్రెస్స్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమి లేదు...**
- **డబల్ ఇంజన్ సర్కార్ తో బిజెపి పాలిత రాష్ట్రాలలో అభివృద్ధి పరుగులు పెడుతుంది...**
- **బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి**



**కరీంనగర్ వెలుతురు జూన్ 12:**

2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ,సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రస్థానం , దిగ్విజయ ప్రయాణం కొనసాగుతుందని బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున సాయంత్రం తల్లోజు ఆచారి మీడియాతో మాట్లాడారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ తో , వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు . కోవిడ్ సమయం నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా ఫ్రీగా రేషన్ బియ్యం ప్రధాని మోదీ అందిస్తున్నారని , ఇది చారిత్రకమైందన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ తో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కోఆర్డినేషన్ తో బిజెపి పాలిత రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజానీకాన్ని మోసం చేసిందని విమర్శించారు. ఏ ఒక్క గ్యారెంటీని, ఏ ఒక్క హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ను విశ్వసించడం లేదని , రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. గత బిఆర్ఎస్, కాంగ్రెస్ సర్కార్ కు పెద్ద తేడా ఏమి లేదన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ , కాంగ్రెస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని , ఇక రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు .

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు అందుకు సంబంధించిన వివరాలను ఆచారి జి ఈ సందర్భంగా వివరించారు.

1) పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 31.3 లక్షల అర్హులైన రైతులలో 31.2 లక్షల మంది రైతులకు నిధులు బదిలీ చేయబడ్డాయి నిధుల బదిలీ రేటు 2024-25లో 99% గా ఉంది.

2) పీఎం ముద్రా యోజన (2015-2024) కాలంలో 75,96,552 లోన్ ఖాతాలు మంజూరై, రూ.72,006.90 కోట్ల మేర రుణాలు మంజూరయ్యాయి, ఇందులో రూ.70,546.70 కోట్లు విడుదలయ్యాయి.

3) పీఎం జనధన్ యోజన కింద మొత్తం 1.27 కోట్ల లబ్ధిదారుల ఖాతాల్లో రూ.5,157.25 కోట్ల నిధులు ఉన్నాయి.

4) పీఎం స్వనిధి పథకం కింద 4,26,227 లబ్ధిదారులకు రూ.1,247.58 కోట్లు మంజూరై, రూ.1,226.43 కోట్లు విడుదలయ్యాయి.

5) పీఎం ఆవాస్ యోజన (పట్టణ) కింద 2024 వరకు 3.6 లక్షల ఇళ్లకు మంజూరు లభించగా, 2.4 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభమై, 2.2 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది రూ.6,150.73 కోట్ల ఆర్థిక సహాయం మంజూరై, రూ.3,806.96 కోట్లు విడుదలయ్యాయి.

6) పీఎం గ్రామ సడక్ యోజన క్రింద 2024 వరకు 14,331 కి.మీ రోడ్లు మంజూరై 12,800 కి.మీ పూర్తి అయ్యాయిబీ 551 వంతెనలు మంజూరై 383 వంతెనలు పూర్తయ్యాయిబీ దీనిపై ?4,948 కోట్లు వ్యయం జరిగింది.

7) పీఎం జన ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్) కింద ఇప్పటివరకు మొత్తం 82,59,718 ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయిబీ గత 30 రోజుల్లో 6,268 కార్డులు విడుదలయ్యాయి.

8) నేషనల్ హైవేస్ కింద 2019 నుండి 2025 వరకు,జాతీయ రహదార్లు మొత్తం 1,488 కిలోమీటర్లు నిర్మించబడినవి, దీనిపై రూ.19,000 కోట్లు వ్యయం జరిగింది.

9) పీఎం ఉజ్వలా యోజన కింద 2025 మార్చి వరకు 11,84,203 గ్యాస్ కనెక్షన్లు విడుదల చేయబడ్డాయి.

10) పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన క్రింద అంత్యోదయ అన్న యోజన ద్వారా 5.67 లక్షల కుటుంబాలు, మొత్తం 1.9 కోట్ల మందికి లబ్ధి చేకూరింది

11) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం 56 లక్షల క్రియాశీల కార్మికులు ఉన్నారు 2020 నుండి 63 లక్షల ఆస్తులు నిర్మించబడ్డాయిబీ అదే కాలంలో ?22,000 కోట్ల ఖర్చు జరిగింది.

12)స్వచ్ఛ భారత్ పథకం క్రింద 6,093 కమ్యూనిటీ శౌచాలయ సముదాయాలు .31,27,637 వ్యక్తిగత గృహ శౌచాలయాలు నిర్మించబడినవిబీ 8,992 గ్రామాలు ODF ప్లస్‌గా ప్రకటించబడ్డాయిబీ అలాగే స్వచ్ఛ భారత్ అర్బన్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ 8,993 గ్రామాలలో, ద్రవ వ్యర్థాల నిర్వహణ 8,456 గ్రామాలలో అమలులో ఉంది.

మౌలిక సదుపాయాల విజయాలు

తొలిసారిగా పసుపు బోర్డును 2023లో తెలంగాణకు కేటాయించింది నరేంద్ర మోదీ సర్కారు.

తెలంగాణలోని ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది.

రైల్వేలుజి

తెలంగాణలో రైల్వే రంగానికి ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా భారీగా పెట్టుబడులు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, సామర్థ్య పెంపు, మరియు సుస్థిర రవాణాకు మొత్తంగా రూ. 80,000 కోట్లను కేటాయించింది.

ఇందులో ఇప్పటికే రూ. 42,000 కోట్లు ప్రాజెక్టులపై ఖర్చు చేస్తున్నారు. ు వీటిలో ఎలక్ట్రిఫికేషన్, కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునికీకరణ పనులు ఉన్నాయి. ఇప్పటివరకు కొత్తగా 346 కిలోమీటర్ల రైలు మార్గాలు నిర్మితమయ్యాయి.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్, వరంగల్, కరీంనగర్ స్టేషన్లను ఇప్పటికే ప్రధాని మోదీ గారు వర్చువల్‌గా ప్రారంభించారు.

సికింద్రాబాద్ మరియు చర్లపల్లి రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు రూ.1,000 కోట్లు కేటాయించింది కేంద్ర సర్కారు. అదనంగా, 39 మోడల్ రైల్వే స్టేషన్ల పునఃనిర్మాణానికి రూ. 400 కోట్లు వెచ్చిస్తోంది.

సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.720 కోట్లు కేటాయించింది కేంద్రం. ఇదే తరహాలో నాంపల్లి, కాచిగూడ వంటి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్టేషన్లను కూడా ఆధునికీకరిస్తోంది కేంద్ర సర్కారు.

తెలంగాణలో 40 స్టేషన్లను అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేస్తోంది కేంద్రం. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 119 స్టేషన్లను పునఃనిర్మించడానికి ఎంపిక చేశారు.

అభివృద్ధికి కేంద్రం ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులు. రాష్ట్ర స్థాయి ఆమోదాల కోసం వేచి ఉండకుండా కేంద్రం ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులను ప్రారంభించింది. ఇది అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యతను సూచిస్తుంది.

తెలంగాణలో ఇప్పటికే 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి.

తెలంగాణకు రైల్వే తయారీ యూనిట్‌ను మంజూరు చేసింది కేంద్ర సర్కారు. దీనిని ?521 కోట్లతో కాజీపేటలో నిర్మించనున్నారు. ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులకు కేంద్రం రూ.1,100 కోట్లు కేటాయించి, మౌలాలి - సనత్ నగర్ మార్గాన్ని ఈ ఏడాది ప్రారంభించింది.

రోడ్లు

తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ రహదారి ప్రాజెక్టులు:

కేంద్రం గత 11 సంవత్సరాల్లో 2,600 కి.మీ కొత్త జాతీయ రహదారులను నిర్మించింది. ఇది 2014 కి ముందు ఉన్న 2,500 కి.మీ పొడవు కంటే రెట్టింపు కంటే ఎక్కువ, దాదాపు ?1.25 లక్షల కోట్లు ఖర్చు చేసింది.

తెలంగాణలో మరో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరించాలని కేంద్రం భావిస్తోంది.

కొనసాగుతున్న పనులలో ఏమేం ఉన్నాయంటే ు

ఇండోర్ మరియు హైదరాబాద్ మధ్య 770 కి.మీ.లతో కూడిన గ్రీన్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి మీదుగా వచ్చే ఏడాది ప్రారంభించబడుతుందని అంచనా.

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సూరత్-నాసిక్-అహ్మద్‌నగర్-షోలాపూర్- కర్నూలు-హైదరాబాద్-చెన్నై-కన్యాకుమారి మీదుగా వెళ్లే 1,100 కి.మీ జాతీయ రహదారి తెలంగాణ గుండా వెళ్లనుంది.

సూర్యాపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే (221 కి.మీ) - రూ. 8,000 కోట్లు

హైదరాబాద్-విశాఖ హైవే (164 కి.మీ) - రూ. 6,040 కోట్లు

నాగపూర్-విజయవాడ హైవే (565 కి.మీ) - రూ. 16,000 కోట్లు

ఆసిఫాబాద్-మంచిర్యాల, భూపాలపల్లి-హన్మకొండ-వరంగల్-ఖమ్మం కారిడార్ (401 కి.మీ) ు రూ. 13,300 కోట్లు నిర్మాణంలో ఉన్న ముఖ్య ప్రాజెక్టుల్లో ఇవీ కొన్ని.

దాదాపు 350 కి.మీ పొడవున్న ప్రతిష్టాత్మకమైన రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్టును భారత ప్రభుత్వ ?20,000 కోట్లతో నిర్మించనుంది.



హైదరాబాద్ చుట్టూ రాబోయే 350 కి.మీ పొడవైన ప్రాంతీయ రింగ్ రోడ్డు చుట్టూ ఔటర్ రింగ్ రైల్వే రోడ్ (ఓ ఆర్ ఆర్) ను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దాదాపు ?26,000 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసిన ఈ ప్రాజెక్టుకు తుది స్థాన సర్వే కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ?13.95 కోట్లు మంజూరు చేసింది.

ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలు, వైద్య విద్య మరియు పరిశోధన సౌకర్యాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను స్థాపించింది.

కేంద్ర ప్రభుత్వం ?6,338 కోట్ల వ్యయంతో రామగుండం ఎరువుల కార్పొరేషన్ లిమిటెడ్‌ను పునరుద్ధరించింది.

సుమారు ?2,170 కోట్ల అంచనా వ్యయంతో 'హసన్-చర్లపల్లి ఎల్పిజి పైప్‌లైన్ ప్రాజెక్ట్' నిర్మించింది. కర్ణాటకలోని హసన్‌ను చర్లపల్లి (హైదరాబాద్ శివారు ప్రాంతం)తో కలిపే ఈ ఎల్పిజి పైప్‌లైన్, ఈ ప్రాంతంలో ఎల్పిజి రవాణా మరియు పంపిణీకి సురక్షితమైన, ఖర్చు-సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైన మార్గాలను ఇది అందిస్తుంది. అదనంగా, కృష్ణపట్నం నుండి హైదరాబాద్ (మల్కాపూర్) వరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) యొక్క బహుళ-ఉత్పత్తి పెట్రోలియం పైప్‌లైన్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం ?1,940 కోట్లు.

2015 నుండి అమృత్ మిషన్ కింద తెలంగాణలో ?810 కోట్ల వ్యయంతో మురుగునీటి పారుదల మరియు సెప్టేజ్ నిర్వహణబీ వరద నీటి పారుదలబీ హరిత ప్రాంతాలు మరియు ఉద్యానవనాలుబీ నాన్-మోటరైజ్డ్ పట్టణ రవాణా వంటి మొత్తం 41 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.

ప్రసాద్ పథకం కింద అలంపూర్ జోగులాంబ దేవి ఆలయం, భద్రాచలం రామాలయం, రామప్ప రుద్రేశ్వరాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది కేంద్ర సర్కారు.

హృదయ్ పథకం కింద ఎంపిక చేసిన నగరాల్లో ఒకటైన వరంగల్‌కు ?70 లక్షలు కేటాయించింది కేంద్రం. మన్యంకొండ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, నిజామాబాద్ డిచ్‌పల్లి రామాలయం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, సిద్దిపేట రామలింగేశ్వర ఆలయం, హైదరాబాద్ ఎల్లమ్మ ఆలయం మరియు రంగారెడ్డి మైసిగండి మైసమ్మ ఆలయం వంటి కొన్ని చిన్న ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేసింది.

తెలంగాణకు మూడు ప్రధాన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లు మంజూరు అయ్యాయి:

మిల్లెట్ల గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, హైదరాబాద్: ఇది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ద్వారా నడిపించబడుతుంది.

కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, సికింద్రాబాద్: దేశీయ రైల్వే భద్రతా సాంకేతికతను అభివృద్ధి చేయడం కోసం ?274 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబడుతోంది.

నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ స్కిల్ సెంటర్లలో భాగంగా ?60,000 కోట్లతో అభివృద్ధి చేయబడుతోంది. నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లను అప్‌గ్రేడ్ చేయడం మరియు భారతదేశం అంతటా ఐదు నైపుణ్య-కేంద్రీకృత జాతీయ కేంద్రాలను స్థాపించడమే దీని లక్ష్యం.

మీడియా సమావేశానికి ముందు 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్ ను తెల్లోజు ఆచారి ప్రారంభించారు.

అలాగే వివిధ రంగాల ప్రొఫెషనల్ తో మీటింగ్ జరిగింది. ప్రొఫెషనల్ మీటింగ్లో పలువురు మోడీ ప్రభుత్వ పనితీరిపై ప్రశంసలు కురిపిస్తూ మాట్లాడారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు గీత మూర్తి, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్ర ప్రసాద్ , జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, మాడ వెంకటరెడ్డి , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, ప్రోగ్రామ్ ఇన్చార్జి గుజ్జుల శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, బండ రమణారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి సమక్షంలో ఘనంగా మేడ్చల్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు గారి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 12:**

తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజును శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు, మన్నె రాజు గారితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకట స్వామి, యూసుఫ్, ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, చారి, మహిళా నాయకురాలు దేవి తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసుల జానపదుల కళాఖండాల పై 60 ఏళ్ల శ్రమను వృధా చేస్తారా..!



భారతీయ సంస్కృతిలో చారిత్రక సాంస్కృతిక మూలాల ప్రాముఖ్యత ఎంతో ఉంది. ప్రజల సాంస్కృతిక అభిరుచులు వాటిని సృష్టించే విజ్ఞానం, సృజనాత్మకతకి అద్దంపట్టే ప్రజా సంస్కృతికి వ్యతిరేకులుగా ముద్ర పడదలుచుకున్నారా?

ప్రపంచంలో ఏ దేశానికైనా తన సంస్కృతికి మూలాధారాలు ఉంటాయి. అవి మన వెన్నంటే వస్తాయి. ప్రజలను మేలుకొలిపే అస్తిత్వ చిహ్నాలుగా నిలుస్తాయి. కానీ ఈ వస్తువులు, పరికరాలు, పనిముట్లు, కళలు భారతదేశానికి సంకేతాలు. ఈ మూల సంపద ఒకే సమయంలో ఆత్మ, శ్వాస, దిక్సూచి కూడా. వేల సంవత్సరాలుగా అభివృద్ధి చెందుతున్న భారతీయ సంస్కృతిలో మూలాలు అనేవి జ్ఞానానికి మూలస్తంభాలు మాత్రమే కాదు, జీవన విధానానికి పునాది కూడా. మనం భారతీయ సంస్కృతిలో మూలాల ప్రాముఖ్యతను వివిధ కోణాల నుంచి పరిశీలిద్దాం.

**సాంస్కృతిక ఆవిష్కరణలకు మూలాల తోడు:**

భారతీయ కళలు, నాట్యం, సంగీతం, శిల్పకళ, వాస్తుశాస్త్రం, పరికరాలు పనిముట్లు వంటి అన్ని రంగాలలోని మూలాలను పరిశీలిస్తే అవి వేదాల, ఉపనిషత్తుల, పురాణాల వంటి ప్రాచీన పాఠ్యాల కన్నా ముందు నుంచే ఉండడం గమనించాలి. ఉదాహరణకు, భారతీయ నృత్య కళల గురించి రెండు వేల ఏళ్ళ కింది 'భరతనాట్య శాస్త్రం' గ్రంథంలో భరతముని వివరించి చెప్పాడు. నాట్యశాస్త్రానికి ఆధారంగా ఈ మ్యూజియంలో ఎన్నో సజీవ సంప్రదాయాలు ఉన్నాయి. నృత్యాలు, సంగీత వాద్యాలు, ప్రదర్శనలు ఇవన్నీ భవిష్యత్తరాలకి ఓ దిక్సూచి వంటివి. మూలాలను అవగాహన చేసుకున్నప్పుడే వాటి లోతును, విలువను గ్రహించగలం.

**ఆధ్యాత్మిక జీవితానికి ఆధారస్తంభాలు:**

భారతీయ ధర్మసిద్ధాంతం, సంస్కృత గ్రంథాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణం, మహాభారతం లాంటి గ్రంథాలు భారతీయుల ఆధ్యాత్మిక జీవనానికి మూలస్తంభాలుగా నిలిచాయి. "అహింసా పరమో ధర్మః", "వసుధైక కుటుంబం", "తత్త్వమసి", "అహం బ్రహ్మాస్మి" వంటి సూక్తులు హిందూ ధర్మం మాత్రమే కాక మానవతా విలువల్ని ప్రతిబింబించేవిగా ఉన్నాయి. ఇవి ప్రాచీన భావజాలాలు అయినప్పటికీ వాటిలో చెప్పిన విషయాలు, సృజనాత్మకత, కళాత్మకత నేటికీ ప్రాముఖ్యతను కోల్పోలేదు.అలాగే, పాళీ, ప్రాకృత భాషలు బౌద్ధ, జైన సాహిత్యానికి మూలాలు. ఈ భాషల్లో ఉన్న సాహిత్య ఖజానా మనకు తాత్వికత, తర్కశాస్త్రం, వైద్యం, న్యాయం, వైశేశికం, నైతికత మొదలైన అంశాల్లో వెలుగునిస్తుంది. మనం ఆధునిక వైద్యానికీ మూలంగా చూసే అనేక అంశాల్ని ఆద్య కళ మ్యూజియం సేకరణ లోని తాళపత్ర గ్రంథాలలో కనుగొనవచ్చు.

నిజానికి మూలాలను మరిచిన సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ఒక జాతి తన మూలాలను విస్మరించినప్పుడు, అది సాంస్కృతికంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. పరదేశీయుల పాలనలో భారతీయ మూలాలను హేళన చేశారు. కానీ స్వాతంత్ర్యం తర్వాత తిరిగి అవి ప్రాధాన్యం పొందాయి. మాతృభాష, మాతృభూమి, మాతృసంస్కృతి –ఈ మూడు మూలాలను గౌరవించడమే భారతీయ సంస్కృతి. నిజమైన మూల ఆరాధన. కాబట్టి ఆద్య కళ వస్తు సేకరణను

నేటి యువతకు పరిచయం చేయాలి . గతం వర్తమానం వేరు వేరు కాదు. అదొక ప్రవాహం. అనేక నదుల సంఘం, సమన్వయ మార్గం. ప్రస్తుత కాలంలో యువత ఆధునికత వైపు పరుగులు పెడుతూ మూలాలను మరచిపోతున్నది. కానీ ఆధునికత అంటే మూలాలను తుడిచి వేసేయడం కాదు. అసలు భారతీయ తత్వమే "నవీనతలో పౌరాణికత, పౌరాణికతలో నవీనత" అనే సమన్వయాన్ని నేర్పుతుంది. "మూలాలను విస్మరించిన వృక్షం పతనమవుతుంది" అన్న చైనీస్ నానుడి మనకీ వర్తిస్తుంది.

"నాటి మూలాలే నేటికీ ఆదర్శాలు – ఆదివాసి, జానపద, ప్రాదేశిక సంస్కృతిని కాపాడ డానికి తిరుమలరావు గారి కి గుర్తింపు ఇవ్వాలి! వారు సేకరించిన ఆద్య కళ ఐదు మ్యూజియంలను ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రం అనేక గొప్ప వారసత్వ సంపదలను, ప్రజల జ్ఞాపకాలనే కాదు, వారి జీవన విధానాలనూ, సాంస్కృతిక వైవిధ్యాన్నీ తనలోని ఆదివాసి తెగల ద్వారా అక్కున చేర్చుకుంది. ఈ తెగల సంస్కృతి అనేది కేవలం ప్రాచీన జీవనశైలికే పరిమితం కాకుండా, ప్రకృతితో సమతుల్యత, సామాజిక సమానత్వం, సుస్థిర జీవన ధోరణులకు ప్రతీకగా నిలుస్తోంది. అయితే ఈ విలువలు నశించిపోతున్న వేళ, వాటిని నిలిపేందుకు పోరాటం చేసినవారిలో ప్రొఫెసర్ తిరుమలరావు కృషి ప్రశంసనీయం.

## ఆదివాసి జీవనరీతికి అర్థం:

గిరిజనుల జీవితం ప్రకృతి కేంద్రితమైనది. అడవి, నదులు, పర్వతాలు – ఇవే వారి గృహాలు, దేవాలయాలు, జీవనాలయాలు. వారు పాటలు పాడతారు, నృత్యాలు చేస్తారు, నాట్యరూపకాల ద్వారా తాము తమ తాలూకు జ్ఞానాన్ని తరాల తరబడి కొనసాగించుకుంటారు. వారి భాష, వస్త్రధారణ, భౌగోళిక సంబంధం అన్నీ భిన్నమైనవే. అయితే ఆధునికత పేరిట ఆ జీవిత పద్ధతుల మీద అణిచివేతలు మొదలయ్యాయి. అటవీ హక్కులపై క్రమంగా, అభివృద్ధి పేరుతో వారి భూములని హరించటం, విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక హక్కుల నుంచి దూరంగా ఉంచటం లాంటి అన్యాయాలు జరిగాయి.

**తిరుమలరావు పాత్ర:**

ఇలాంటి పరిస్థితుల్లో తిరుమలరావు తన జీవితాన్ని గిరిజనుల సాధికారత కోసం అంకితమిచ్చారు. ఆయన అనేక ఆదివాసి సమాజాలు ఎదుర్కొంటున్న సమస్యల చూసినవారు. సాంస్కృతిక పరిరక్షణకు తోడుగా, ఆయన విద్యాభివృద్ధి, హక్కులపై అవగాహన, భాషా పరిరక్షణ వంటి అంశాల్లో ఉద్యమాలు నిర్వహించారు. ఆయన గిరిజన భాషలపై పరిశోధనలు చేశారు, తండాలలో పాఠశాలలు ఏర్పరచేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు. గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్థానిక వన్య సంపద ఆధారిత స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ఆదివాసుల పండుగలు, దేవతలు, చరిత్రను డాక్యుమెంట్ చేసి భవిష్యత్ తరాల కోసం భద్రపరిచే కృషి చేశారు. తిరుమలరావు వ్యక్తిగతంగా ఏమి ఆశించకపోయినా, ఆయన సేవలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం అనేది ఆదివాసీ ప్రజల పట్ల గౌరవ సూచిక అవుతుంది. అలాంటి వ్యక్తుల సేవలను గుర్తించి వారిని పురస్కారాలతో సత్కరించడం వల్ల ఇతరులు కూడా ప్రేరణ పొందుతారు. ఈ రోజుల్లో కేవలం రాజకీయంగా లబ్ధి పొందేలా ఆదివాసీ హక్కులను ప్రస్తావించటం జరుగుతోంది. కానీ నిజంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించే నాయకత్వం అత్యంత అవసరం. తిరుమలరావు వంటి వ్యక్తుల జీవితాన్ని విద్యాసంస్థల్లో ఒక అధ్యయనంగా తీర్చిదిద్దితే మాత్రమే క్షేత్ర పర్యటనలతో, పరిశోధనలతో, అధ్యయనాలతో రాబోయే తరం ఇలాంటి వారసత్వాన్ని కాపాడుకో గలదు.

## మౌలికమైన ప్రశ్నలు:

ఆదివాసుల భూములపై వారి హక్కులు ఎంతవరకు అమలవుతున్నాయి?వారి భాషల కు గుర్తింపు ఇస్తున్నామా. వారి దైవాలకథలు, వారి వీరగాథలు, గాన సంప్రదాయాలు, జ్ఞాన సంప్రదాయాలు ఎంతవరకు సంరక్షణ పొందుతున్నాయి? వారి జీవన విధానాన్ని ఆధునిక విధానాల్లో ఎలా మిళితం చేయవచ్చు? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే బాధ్యత తిరుమలరావు గారిలాంటి వారిదే కాదు – మనమంతా కలసి మెలసి చర్చించి తీసుకోవాల్సిన నిర్ణయాలు. పదిమంది పది సంస్థలు కలిసి సామాజిక బాధ్యతతో , సామూహిక కృషితో నెరవేర్చవలసిన కార్యక్రమాలు. ప్రొఫెసర్ తిరుమలరావు గారి జీవితమే ఆదివాసి జీవన విధానానికి గుమ్మల కొలది అనుభవాల చరిత్ర. ఆయన కృషికి గుర్తింపిచ్చే విధంగా ప్రభుత్వం, సాహిత్య అకాడమీలు, యూనివర్సిటీలు ఆయన సేవలను గుర్తించాలి. అవార్డుల కన్నా ఆయన అనుభవాలను రంగరించి అధ్యయన ప్రణాళికలు రూపొందించాలి.

**"సంస్కృతి కాపాడుకోలేకపోతే సమాజం నశిస్తుంది - ఆదివాసుల పునాదుల చరిత్రకు ముంచి ఉన్న ప్రమాదం":**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు తమ తాత్కాలిక విజ్ఞానం, సంప్రదాయాలను విద్యా వ్యవస్థల ద్వారా, ప్రభుత్వ విధానాల ద్వారా, మ్యూజియంలు, నృత్య–కళా మండలులు, ఉత్సవాల రూపంలో సంరక్షిస్తున్నాయి. ఉదాహరణకు, ఆస్ట్రేలియాలోని అబోరిజినల్ జాతుల భాషలు, కళలు, నృత్యాలు ప్రభుత్వ స్థాయిలో ప్రోత్సాహం పొందుతున్నాయి. అమెరికాలో 'నేటివ్ అమెరికన్' తెగల చరిత్ర, వారి జీవన విధానాలు, ప్రత్యేక తరగతుల రూపంలో విద్యార్థులకు బోధిస్తున్నారు. కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాలు స్థానిక తెగల సంస్కృతిని రాజ్యాంగ హామీతోనే రక్షింపబడుతున్నాయి. అది ఇక్కడ ఎందుకు సాధ్యం కాదు.

అయితే మన దేశంలో, ముఖ్యంగా ఆదివాసీల విషయంలో ప్రభుత్వాల, పౌర సమాజాల తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఈ నిర్లక్ష్యాన్ని ఆయన ప్రశ్నిస్తారు. ఈ నిర్లక్ష్యాన్ని కొనసాగించవద్దని ఆయన ఆశిస్తారు.
గిరిజన ప్రాంతాలలో విద్యా, వైద్యం, కమ్యూనికేషన్, ప్రాథమిక వనరుల విషయంలో ప్రభుత్వాలు అసమర్థంగా వ్యవహరిస్తున్నాయనీ ఇక ముందు అలా జరగకూడదని నొక్కి చెబుతారు. గిరిజనుల భాషలు కనుమరుగైపోతున్నాయి. అందుకే గోండు ఆదివాసీల గుంజాల గోండి లిపిని ప్రపంచ ప్రఖ్యాతి గాంచేలా చేశారు.వారి నృత్యాలు, పాటలు, పోరాట గాథలు పుస్తకాల్లో నిలిపే ప్రయత్నాలు ప్రభుత్వ స్థాయిలో జరగడం లేదు. అందుకే ఆయన ఆదివాసీల వీరగాథలను సేకరించి సమ్మక్క సారమ్మ కథ లని సొంతంగా పుస్తకాలు వేశారు.అంతేకాదు, జలవనరుల పేరుతో, అటవీ చట్టాల పేరుతో ఆదివాసీల భూములు హరించడం జరుగుతోంది. ఇది వారి జీవనవిధానాన్ని ధ్వంసం చేస్తోంది.ఆదివాసుల సంస్కృతి అనేది ఒక పునాది గల చరిత్ర. అరణ్యాల మధ్య వన్యప్రకృతికి హాని చేయకుండా జీవించగలిగే జీవనశైలి అది. ప్రకృతి ఆధారిత ఉత్పత్తులు, తులనాత్మకంగా లాభాపేక్షలేని వ్యవస్థలు, సామూహిక శ్రమ, పంచాయతీ పద్ధతులు – ఇవన్నీ సమాజానికి మార్గదర్శకాలుగా నిలవగలవు. వందల ఏళ్ల నాటి బంజారా, కోయ, గొండి, చెంచు, సవర, కొలాం, తోటి, లంబాడి వంటి తెగల జీవన విధానాలు ఇప్పటికీ ఆదర్శప్రాయంగా ఉంటాయి. సంప్రదాయాల పరంగా ఆదివాసుల వద్ద ఉన్న సాంస్కృతిక సంపద అద్భుతమైనది. వారిది ఒక నిర్దిష్ట అసమానతలు లేని జీవన విధానం. అందుకే వారిది దానిపై ఆధారపడే జీవన శైలి. వన్యజీవుల తోడ్పాటు, విత్తనాల పరిరక్షణ, వనవృద్ధి, జంతు ప్రేమ, సాంప్రదాయ వైద్యం– ఇవన్నీ ఆధునిక ప్రపంచానికి ఉపయోగపడగలిగే అంశాలు. కానీ ఈ సంపదను గౌరవించే బదులు, వాటిని మూఢనమ్మకంగా చిత్రీకరించి అవహేళన చేయడం అందులోని మనుషుల అభివృద్ధిని అడ్డుకుంటోంది.

బహుజన చరిత్రలో ఆదివాసుల పాత్ర ఎంతో కీలకమైనది. చారిత్రకంగా చూస్తే, బ్రిటిష్ వలస పాలనను ఎదిరించిన తొలి పోరాటాలు ఆదివాసుల నుంచే వచ్చాయి – బిర్సా ముండా, తిల్కా మంజీ, అల్లూరి, రాంజీ గోండు, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు లాంటి నాయకులు వారి చరిత్ర ఒక ఉదాహరణ. కానీ మన చరిత్ర పాఠ్యపుస్తకాల్లో వీరి గాథలు లేకపోవడం వలసవాద తత్వానికి తలవంచిన మనువాదపు ప్రభావాన్ని వెల్లడిస్తుంది.

ఇప్పటికీ ఆదివాసులు మనుగడ కోసం పోరాడుతున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాల వరకు ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ గుత్తేదారులకు అనుకూలంగా మారిపోతున్నాయి. అడవులు, నదులు, పర్వతాలు – ఇవన్నీ అభివృద్ధి పేరుతో లబ్దిదారులకు అప్పగించబడుతున్నాయి. ఇందులో గిరిజనులు బానిసలుగా మారిపోతున్నారు. ఇది వారి సంస్కృతిపైన ముసురుకుంటున్న ఆదివాసీ వ్యతిరేక మబ్బు'. దీనిని ఆపగలగాలి. ఆదివాసుల జీవనశైలి వేరే, వారు ప్రకృతి ఆరాధకులు. భారతదేశం స్వతంత్రంగా ఉండాలంటే, ప్రకృతిని గౌరవించే జీవనవిధానం, స్థానికత ఆధారిత చరిత్ర, బహుజన సాంస్కృతిక దృక్పథం అవసరం. ఆదివాసుల సంస్కృతి – అత్యంత పాతది కాదు, కాలం చెల్లినది కాదు. అది ఒక బోధన శాస్త్రం, ఒక సమాజ నిర్మాణ పాఠశాల. ప్రపంచ దేశాలు తమ స్థానిక తెగల వారసత్వాన్ని పరిరక్షించుకుంటూ అభివృద్ధి చెందుతుంటే, మన దేశంలో మాత్రం అభివృద్ధి పేరుతో ఆ మూలాలను నాశనం చేస్తున్నాం. ఇది కేవలం గిరిజనుల సమస్య కాదు. అనేక జాతుల సమస్య. ఇప్పుడుమనం మారాలి. ఆదివాసుల సంస్కృతిని ఆదరించాలి, ఆడబిడ్డలా కాపాడుకోవాలి.

**స్వతంత్ర చరిత్రకారుడు - జయదీర్ తిరుమలరావు కృషికి గుర్తింపునివ్వాలి. సముచితమైన వ్యాఖ్యానం చేయవలసింది. నాలుగు మంచి మాటలు పలకవలసిందే:**

ఆధ్య కళ మ్యూజియంలో భద్రపరచబడిన చరిత్ర మనకు మార్గదర్శనంగా భావించవలసి ఉంటుంది. ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ పట్టణంలో జన్మించారు. అక్కడే ఉన్నత విద్య అభ్యసించారు. ఆయనకు, భారతీయ చరిత్ర, ఆదివాసి జీవన విధానాలు, ప్రజల మౌలిక జీవన తత్వాలపై ప్రత్యేక ఆసక్తి. గ్రామీణ జీవితం, పాత వస్తువుల పట్ల ఆయనకున్న మమకారం చిన్ననాటి నుంచే స్పష్టమైంది. జీవనోపాధి కోసం ఆయన ప్రొఫెసర్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగించినా, సంపదగా భావించినది మాత్రం నాటి వాడుకలో గల పరికరాలే, వస్తువులే. సంగీత వాద్యాలే.

## ఆయన సేకరించిన సంపద బహుముఖీనం:

ఈ కళాఖండాల ద్వారా, సేకరించిన అనేక వస్తువుల సహకారంతో ఆధారాలతో భవిష్యత్తుని నిర్మించడం, ఇతర పరిశోధకులకు వాటిని అందించడం, ఆ రంగంలో విదేశాలతో పోటీగా పరిశోధన అధ్యయనాన్ని పెంచడం తన బాధ్యతగా భావిస్తున్నారు. ఈ వస్తువుల్లో కొన్ని భారతదేశ స్వాతంత్ర్యం ముందు నాటి నుండి వాడుకలో ఉన్నవిగా గుర్తించబడ్డాయి. ఆచార వ్యవహారాల్ని ప్రతిబింబించే వీటి ప్రత్యేకత మన ఊరి సంస్కృతి, మన చుట్టూ నివసించిన మానవ సంస్కృతి నాగరికత. సామాన్య ప్రజల అసామాన్య జీవనవిధానాన్ని తెలిసికొనాలనుకునే ప్రతీ కొత్త తరం విద్యార్థికి ఒక అమూల్య సంపద.

**తన ఇల్లే ఒక మ్యూజియం. రెండు బెడ్ రూమ్ ల ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మ్యూజియం:**

ఈ సంపదను భద్రపరచాలనే తపనతో, తిరుమలరావు తన ఇంటిని ఒక చిన్న మ్యూజియంలా మార్చారు. సొంత ఖర్చుతో, ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండానే, తలుపు తీసిన ప్రతీసారీ ఒక చరిత్రపు పుట తడుముకునేలా ఆయన ఆ ఇంటిని రూపొందించారు. చెత్తగా భావించిన పాత వస్తువుల్లో చరిత్రను చూసిన దృష్టి ఆయనది. ఆయన మ్యూజియంలో పాఠశాల విద్యార్థులు, పరిశోధకులు, చరిత్రాభిమానులు తరచూ వస్తూ ఉంటారు. ప్రతి వస్తువు వెనక కథను ఆయన స్వయంగా వివ రించి చెప్పేలా తీర్చిదిద్దారు.

**ఏళ్లుగా తన ఖర్చుతో చేస్తున్న ఈ యత్నం ఒక యజ్ఞం:**

ఇది ఒక రోజు పని కాదు, ఒక సంవత్సరం కృషి కాదు. 50 సం?లకు పైగా ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు ఈ ప్రయత్నంలో నిబద్ధతతో ఉన్నారు. జీతం సొమ్ము పొదుపు చేసి, తిరిగి చరిత్రకే వెచ్చించిన ఆయన జీవితంలో మౌలిక అవసరాలకంటే మౌలిక చరిత్రే ముఖ్యం అయింది. ప్రజల సంస్కృతి ఆయనకు తరగని గని అయ్యింది.
గత ప్రభుత్వం పెద్దగా గుర్తింపు ఇవ్వకపోయినా, ప్రజల ఆదరణ ఆయనకు అండగా నిలిచింది. ఆయన సేకరణలపై డాక్యుమెంటరీలు వచ్చాయి, బహుమతులు లభించాయి, కానీ ఆయన కృషికి సరైన గౌరవం మాత్రం దొరక లేదనేది వాస్తవం. తిరుమలరావు గారి జీవితం మనకు ఒక అద్దం లాంటిది. ఆ అద్దంలో మనకి మనం చూసుకుంటే మనం ఎంత చిన్న వాళ్ళమో తెలిసిపోతుంది. ప్రజల పట్ల చెరగని గౌరవం, అభిమానం ఉంటే ఏమేం సాధించగలమో చూపించే ప్రేరణ ఆయన జీవితం. చరిత్ర పట్ల, సంస్కృతి పట్ల గౌరవం కలిగి ఉండే ప్రతీ వ్యక్తికి ఆయన ప్రేరణాత్మక జీవనగాథ. నిజంగా, ఆయన మ్యూజియం కేవలం వస్తువుల ప్రదర్శన కాదు – అది మన మూలాల పట్ల కృతజ్ఞత వ్యక్తీకరణ.

అవగాహన లేని కొందరు విద్యార్థులు, ఆదివాసీ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి ఆదివాసి సాంస్కృతిక వ్యతిరేకులతో కలసి ఆధ్య కళ కోసం రిపేరు చేస్తున్న భవనాలపై దాడులు చేయడం బాధాకరం. బహుజన చరిత్రను చెరిపేయాలన్న కుట్రలలో భాగంగా దీనిని చూడాలి. బహుజన చరిత్ర అనేది శ్రమజీవుల జీవన సౌందర్యానికి ప్రతిరూపం. ఇది సామాజిక న్యాయ పథానికి మార్గదర్శి. అయితే ఇటీవలి కాలంలో ఈ చరిత్రపై దాడులు జరుగుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ఈ దాడులు కేవలం భౌతిక ఆస్తులపై మాత్రమే కాక, ప్రజల చైతన్యంపై, వారికొరకు న్యాయం కోసం పోరాడిన మహనీయుల మౌలిక గుర్తింపుపై జరుగుతున్న మానసిక దాడులుగా పరిగణించాలి.

**ఇటీవల మ్యూజియంపై దాడి - చరిత్రను చెరిపేయాలన్న కుట్రే:**

బహుజన చరిత్రను విశ్లేషించే వేదికగా ఏర్పాటవుతున్న మ్యూజియంపై జరిగిన దాడి అనేది యాదృచ్ఛికం కాదు. ఇది చరిత్రను చెరిపేయాలన్న శక్తుల కుట్రలో ఒక భాగం. ఇందులో ఉన్న పుస్తకాలు, అరుదైన ఫోటోలు, ఉద్యమ చరిత్రకు సంబంధించి కలిపిన డాక్యుమెంట్లు కాపాడుకోవాలి. ఆద్య కళ మ్యూజియం పై జరిగిన దాడి మౌలిక హక్కుల ఉల్లంఘన మాత్రమే కాదు, ప్రజల సాంస్కృతిక హక్కులపై, గుర్తింపుపై జరిగిన హేయమైన దాడి. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే హక్కు, తాను నమ్మిన భావజాలాన్ని ఆచరించుకునే స్వేచ్ఛ ఉంది. చరిత్రను గౌరవించడం, దానిని భవిష్యత్ తరాలకు అందించాలనే సంకల్పం కూడా అదే స్వేచ్ఛలో భాగం. అయితే ఆ మ్యూజియంపై జరిగిన దాడి ద్వారా ఈ హక్కులన్నిటి పై దాడిగానే చెప్పుకోవాలి. ఇది ఒక దురదృష్టకర ఘట్టంగా మిగిలింది. ఆద్యకళ మ్యూజియంపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండి0చాలి. ఇది కేవలం ఎవరైనా వ్యక్తిగత దాడి కాదు. ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల సంస్కృతిపై, చరిత్రపై, సృజనాత్మకతపై జరిగిన దాడి – ఇది న్యాయ, రాజ్యాంగ, చరిత్ర, సంస్కృతి రంగాలన్నింటిపై జరిగిన దాడి. అందుకే ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. అందుకే ఇటువంటి ప్రయత్నాలను అడ్డుకునేందుకు కుట్రలు, దాడులు చేస్తూ ప్రజల పాత్రని చెరిపేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. చారిత్రికంగా ఎప్పటికీ బహుజనులే ఈ దేశాన్ని నిర్మించారు. కానీ ప్రజా వ్యతిరేకుల వ్యూహం వారి చరిత్రను ఎప్పటికీ అంధకారంలో ఉంచేలా చేస్తుందనడానికి ఇలాంటి దాడులే చేస్తారని ఉదాహరణ గా చెప్పుకోవచ్చు.

**ఆద్య కళ మ్యూజియంకు గుర్తింపు ఇవ్వడం అవసరం:**

తిరుమలరావు గారు గత 5 దశాబ్దాలుగా శ్రమజీవుల చరిత్రను, బహుజన ఉద్యమాల పునాది వ్యక్తుల జీవితాలను డాక్యుమెంట్ చేస్తూ, వాటిని ప్రజల దృష్టికి తీసుకురావడంలో నిరంతర కృషి చేశారు. ఆయన చేసిన ఈ సేవకు గౌరవంగా, ప్రభుత్వమే ఆయన పేరిట మ్యూజియాన్ని నిర్మించి గుర్తింపు ఇవ్వడం అత్యవసరం. భవిష్యత్ తరాలకు చరిత్రను అందించాలంటే,
బహుజన చరిత్రను సమగ్రంగా భవిష్యత్ తరాలకు అందించాలంటే వ్యక్తిగతంగా, స్వచ్ఛందంగా నడుస్తున్న ప్రదర్శనలు సరిపోవు. దీనికోసం హైదరాబాద్ నగరంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలి. ప్రతి ఏటా రెండు మూడు కోట్ల బడ్జెట్ మ్యూజియం భవనాలు శాశ్వత రాతిపదికన నిర్మాణం చేపట్టాలి. దీనిని తిరుమలరావు పేరిట స్థాపించి, ఆయనే సేకరించిన పత్రాలు, అనేక కళాఖండాలు, ప్రదర్శనలు ఆ మ్యూజియంలో ఉంచాలి. నిర్వహణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి.

తిరుమలరావు గారు నిస్వార్థంగా తాను సంపాదించిన మొత్తాన్ని ఈ చరిత్ర కోసం ఖర్చుచేస్తూ, గ్రామా గ్రామాన తిరుగుతూ సమాచారాన్ని సేకరించారు. అలాంటి కృషికి నిజమైన గౌరవం ప్రభుత్వ గుర్తింపు ద్వారా రావాలి. మ్యూజియం ద్వారా బహుజన యువతలో చైతన్యం పునఃస్థాపన అవుతుంది. వారిలో స్ఫూర్తి కలుగుతుంది. మన చరిత్రను మనమే వ్రాసుకునే వీలు కలుగుతుంది. వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి, ఎందుకంటే ఆయన నల్లమల అచ్చంపేట నుంచి వచ్చిన వ్యక్తిగా ఆదివాసుల జీవన పరిణామాలు తెలిసిన వ్యక్తిగా ఆదివాసుల కొరకై ముందుండే నాయకులు. ముఖ్యమంత్రి ప్రజల ఆకాంక్షల మేరకు సంస్కృతి పరిరక్షణ చేయాలి.

తెలంగాణకు ప్రజాస్వామ్య భావాలు కలిగిన నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. ఆయన నిజంగా ప్రజాపక్ష నేతగా నిలవాలంటే ఈ దాడిపై స్పందించాలి. తిరుమలరావు చేసిన కృషిని గుర్తించి మ్యూజియాన్ని నిర్మించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే చేపడుతుందని ప్రకటన చేయాలి. ఇది బహుజనుల మనోభావాలను గౌరవించే చర్య అవుతుంది.

చరిత్ర అనేది భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది. ఆ చరిత్రను చెరిపేయాలనే కుట్రలను అరికట్టాలంటే ప్రభుత్వమే ముందుకు రావాలి. తిరుమలరావు వంటి ప్రజా చరిత్రకారులకు గౌరవం ఇవ్వాలంటే మ్యూజియం నిర్మాణమే సరైన మార్గం. ఇది బహుజనుల గౌరవానికి, వారిపట్ల న్యాయానికి ప్రతీకగా నిలుస్తుంది.



మన్నారం నాగరాజు

# చదువుకు వసతుల కరువు - ఫీజులకు జేబుల ఖాళీ!"

ప్రభుత్వ బడుల్లో చెప్పే టీచర్ ప్రైవేటు స్కూళ్లలో వాళ్ల పిల్లల్ని చేర్పిస్తున్నారు.
ప్రభుత్వ బడుల్లో చెప్పే టీచర్లకు ఆ బాధ్యత లేదు.
ప్రభుత్వ బడుల్లో నలుగురు పిల్లల దుస్థితి - ప్రైవేట్ బడుల్లో డబ్బుల దాహం
బడి వసతిలేనిదే... ఫీజు ఎక్కులేనిదే ప్రభుత్వ బడిలో ఆశలు
నలుగుతున్నాయి - ప్రైవేట్ బడిలో జేబులు ఖాళీ అవుతున్నాయి
విద్యా వ్యవస్థ: ఒకవైపు వృద్ధిపథం... ఇంకోవైపు వృద్ధిచెత
ఒకదానిలో అభివృద్ధి లేక... మరొకదానిలో అభివృద్ధి పేరుతో దోపిడి

**విద్యార్థుల భవితవ్యం:**

**ప్రభుత్వ పాఠశాలల్లో ఆశలు అడుగంటుతున్నాయా? ప్రైవేటులో జేబులు ఖాళీ అవుతున్నాయా? - ఒక సమగ్ర విశ్లేషణ**

"చదువుకు వసతుల కరువు – ఫీజులకు జేబుల ఖాళీ!" అనే నినాదం నేడు మన విద్యా వ్యవస్థలో నెలకొన్న చేదు వాస్తవాలను కళ్ళకు కడుతోంది. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయి. ఈ ద్వంద్వ పరిస్థితి విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది, సమాజంలో ఆర్థిక అసమానతలను మరింత పెంచుతోంది.

ప్రభుత్వ పాఠశాలల దుస్థితి – ఆశలు అడుగంటుతున్న ఆవరణలు

ప్రభుత్వ పాఠశాలల దుస్థితికి అనేక కారణాలున్నాయి. వాటిలో ప్రధానమైనది – ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడం. ఇది ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య పట్ల వారికి ఉన్న అపనమ్మకాన్ని, లేకపోతే బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా సూచిస్తుంది. తమ పిల్లలకే మెరుగైన విద్యను కోరుకునే ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలల్లోని మిగిలిన విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఎందుకు శ్రద్ధ చూపడం లేదనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ వైరుధ్యం విద్యార్థులలో, తల్లిదండ్రులలో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.

కనీస మౌలిక వసతుల కొరత: ప్రభుత్వ పాఠశాలల్లో "నలుగురు పిల్లల దుస్థితి" అనేది కేవలం మాట కాదు, అదొక చేదు వాస్తవం. సరైన తరగతి గదులు లేక, తరచుగా పెచ్చులు ఊడిపడుతున్న గోడలు, పగిలిన కిటికీలతో కూడిన గదుల్లో విద్యార్థులు చదువుకోవాల్సి వస్తుంది. అనేక పాఠశాలల్లో తాగునీటి సదుపాయం, శుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం ప్రధాన సమస్య. బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడం వల్ల పాఠశాలలకు వెళ్ళడానికి సంశయిస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. క్రీడా స్థలం లేకపోవడం, లైబ్రరీ సౌకర్యం లేకపోవడం, కంప్యూటర్ ల్యాబ్‌లు నిరుపయోగంగా ఉండటం వంటివి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయి.

**ఉపాధ్యాయుల కొరత మరియు నాణ్యత:**

కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయులు లేరు. ఉన్న కొద్దిమంది ఉపాధ్యాయులపై అధిక భారం పడుతోంది. కొన్ని చోట్ల, బదిలీలు, పదోన్నతులు వంటి కారణాలతో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండిపోతున్నాయి. శిక్షణ లేకపోవడం, ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన లేకపోవడం కూడా నాణ్యమైన విద్యకు అడ్డంకులుగా మారుతున్నాయి. ఫలితంగా, విద్యార్థులు అకడమిక్‌గా, మానసికంగా వెనుకబడిపోతున్నారు.

ప్రైవేటు పాఠశాలల దోపిడీ – జేబులు ఖాళీ అవుతున్న వైనం

దీనికి పూర్తి విరుద్ధంగా, ప్రైవేటు పాఠశాలలు డబ్బుల దాహంతో విద్యా వ్యాపారాన్ని పోషిస్తున్నాయి. "బడి వసతిలేనిదే... ఫీజు ఎక్కులేనిదే" అన్నట్లుగా, కనీస ప్రమాణాలు లేకపోయినా ఫీజులు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి.

**అధిక ఫీజుల వసూలు:**

అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో పాఠశాలలు నడుపుతూ, లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ప్రవేశ రుసుము, ట్యూషన్ ఫీజు, ప్రత్యేక తరగతుల ఫీజు, కంప్యూటర్ ల్యాబ్ ఫీజు, లైబ్రరీ ఫీజు, క్రీడా ఫీజు, నిర్వహణ ఫీజు – ఇలా రకరకాల పేర్లతో తల్లిదండ్రుల నుండి డబ్బులు దండుకుంటున్నారు.

**అదనపు వసూళ్లు, దాచిన ఖర్చులు:**

విద్యార్థుల సంఖ్యకు మించి చేర్చుకోవడం, అదనపు తరగతుల పేరుతో వసూలు చేయడం, యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ, రవాణా, మరియు అకడమిక్ ట్రిప్‌ల పేరుతో పెద్ద మొత్తంలో వసూలు చేయడం ప్రైవేటు పాఠశాలల్లో నిత్యకృత్యంగా మారిపోయాయి. చాలా పాఠశాలలు నిర్దిష్ట దుకాణాల నుండి మాత్రమే




యూనిఫామ్, పుస్తకాలు కొనుగోలు చేయాలని బలవంతం చేయడం ద్వారా కమిషన్లు దండుకుంటున్నాయి. ఇది తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోంది.

**మెరిసే ఆర్భాటం, లోపించిన నాణ్యత:**

కొన్ని ప్రైవేటు పాఠశాలలు తమను తాము అత్యున్నత ప్రమాణాలు గలవిగా చెప్పుకుంటూ, పెద్ద పెద్ద భవనాలు, డిజిటల్ తరగతి గదులు, ఏసీ సదుపాయాలు వంటి ఆకర్షణలతో తల్లిదండ్రులను ప్రలోభపెడతాయి. కానీ, అంతర్గతంగా బోధనా నాణ్యతలో రాజీపడటం, అనుభవం లేని ఉపాధ్యాయులను తక్కువ జీతాలకు నియమించడం వంటివి జరుగుతుంటాయి. మార్కులు, ర్యాంకుల వెంట పడటం తప్ప, విద్యార్థుల సమగ్ర వికాసం పట్ల శ్రద్ధ చూపకపోవడం కూడా ఒక ప్రధాన సమస్య.

**విద్యా వ్యవస్థ:**

ఒకవైపు వృద్ధిపథం... ఇంకొవైపు వృద్ధిచెత

మన విద్యా వ్యవస్థ ఒకవైపు వృద్ధి పథంలో పయనిస్తున్నట్లుగా కనిపిస్తున్నప్పటికీ, మరోవైపు వృద్ధిచెత (అంటే ఎదుగుదల లేకపోవడం లేదా తిరోగమనం) స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ రంగంలో విద్య అభివృద్ధి లేకపోవడం, ప్రైవేటు రంగంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న దోపిడీ ఈ వ్యవస్థను పట్టి పీడిస్తున్నాయి. "ఒకదానిలో అభివృద్ధి లేక... మరొకదానిలో అభివృద్ధి పేరుతో దోపిడి" అన్నది నేటి విద్యా వ్యవస్థకు అద్దం పడుతోంది.

**సామాజిక అసమానతల విస్తరణ:**

ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడటం, ప్రైవేటు పాఠశాలలు ఖరీదైనవిగా మారడం వల్ల సమాజంలో ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. డబ్బున్న వాళ్ళ పిల్లలు నాణ్యమైన విద్యను పొంది ఉన్నత స్థానాలకు చేరుకుంటే, పేదల పిల్లలు నాణ్యత లేని విద్యతో వెనుకబడిపోతున్నారు. ఇది సామాజిక వర్గాల మధ్య అంతరాన్ని పెంచి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోంది.

**మానవ వనరుల దుర్వినియోగం:**

నాణ్యమైన విద్య లేకపోవడం వల్ల యువతలో నైపుణ్యాల కొరత ఏర్పడుతుంది. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. భవిష్యత్తులో దేశాన్ని నడిపించాల్సిన మానవ వనరులు సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది.

2009లో "విద్య హక్కు చట్టం" (Right to Education Act - RTE Act) తీసుకువచ్చినప్పటికీ, దాని అమలులో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి.

విద్య హక్కు చట్టం (RTE Act) - ఆశించిన లక్ష్యాలు, అంతర్గత లోపాలు

భారత రాజ్యాంగంలోని 21A అధికరణం ప్రకారం, 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే లక్ష్యంతో "పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009" (RTE Act) తీసుకురాబడింది. ఈ చట్టం ఏప్రిల్ 1, 2010న అమలులోకి వచ్చింది. దీని ద్వారా విద్య ప్రతి బిడ్డకు ప్రాథమిక హక్కుగా మారింది.

**RTE చట్టం యొక్క ప్రధాన అంశాలు:**

**ఉచిత నిర్బంధ విద్య:**

6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఎలాంటి ఫీజులు లేకుండా ప్రాథమిక విద్య (1వ తరగతి నుండి 8వ తరగతి వరకు) అందించడం.

**ప్రవేశ నిరాకరణ లేదు:**

ఏ విద్యార్థికీ పాఠశాలలు ప్రవేశాన్ని నిరాకరించకూడదు. వయస్సు ఆధారంగా తగిన తరగతిలో చేర్చాలి.

**నాణ్యత ప్రమాణాలు:**

విద్యార్థి–ఉపాధ్యాయ నిష్పత్తి, మౌలిక వసతులు,




ఉపాధ్యాయ అర్హతలు, పాఠశాల పనిదినాలు వంటి వాటికి సంబంధించి నిర్దిష్ట ప్రమాణాలను నిర్దేశించింది.

శారీరక, మానసిక వేధింపుల నిషేధం: పిల్లలను శారీరకంగా లేదా మానసికంగా వేధించడాన్ని నిషేధించింది.

**ప్రైవేటు పాఠశాలల్లో EWS కోటా:**

ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలు తమ మొత్తం సీట్లలో 25% బలహీన వర్గాలు (Economically Weaker Sections - EWS) మరియు ప్రతికూల సమూహాలకు చెందిన పిల్లలకు కేటాయించాలి. ఈ పిల్లల ఖర్చులను ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.

**డిటెన్షన్ విధానం లేదు:**

8వ తరగతి వరకు విద్యార్థులను తరగతిలో నిలపడం లేదా బహిష్కరించడం వంటివి నిషేధించింది (అయితే, ఇటీవల ఈ నిబంధనలో కొన్ని సవరణలు వచ్చాయి).

గుర్తింపు లేని పాఠశాలల నిషేధం: గుర్తింపు లేకుండా ఏ పాఠశాలను నడపకూడదు.

RTE అమలులో సవాళ్లు – లక్ష్యాలు ఎందుకు నెరవేరడం లేదు?

RTE చట్టం ఆశయాలు గొప్పవైనప్పటికీ, దాని అమలులో అనేక సవాళ్లు, లోపాలు వెలుగుచూశాయి.

**ప్రభుత్వ పాఠశాలల దుస్థితి – ఆశలు అడుగంటుతున్న ఆవరణలు:**

RTE చట్టం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయ ప్రమాణాలపై నిర్దిష్ట నిబంధనలు విధించినప్పటికీ, చాలా పాఠశాలలు ఇప్పటికీ వాటిని చేరుకోలేకపోతున్నాయి.

**మౌలిక వసతుల కొరత:**

అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ సరైన తరగతి గదులు, తాగునీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, ఆట స్థలాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌లు లేవు. ఈ వసతులు లేకపోవడం వల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గడంతో పాటు, వారికి నాణ్యమైన విద్య అందడం లేదు.

**ఉపాధ్యాయుల కొరత, నాణ్యత:**

RTE చట్టం నిర్దేశించిన విద్యార్థి–ఉపాధ్యాయ నిష్పత్తి (Pupil-Teacher Ratio - PTR) చాలా చోట్ల పాటించబడటం లేదు. తగినంత మంది అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకపోవడం, ఉన్న వారికి ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ లేకపోవడం వంటివి బోధనా నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడం, ప్రభుత్వ పాఠశాలల పట్ల వారికి ఉన్న నమ్మకం లేకపోవడాన్ని స్పష్టం చేస్తుంది.

ఆర్థిక వనరుల కొరత: చట్టం అమలుకు అవసరమైన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 55:45 నిష్పత్తిలో భరించాలని ఉన్నా, అనేక రాష్ట్రాలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. నిధుల కేటాయింపులో జాప్యం, దుర్వినియోగం కూడా సమస్యలను తీవ్రతరం చేస్తున్నాయి.

**ప్రైవేటు పాఠశాలల దోపిడీ – జేబులు ఖాళీ అవుతున్న వైనం:**

RTE చట్టం ప్రైవేటు పాఠశాలలను నియంత్రించడానికి ప్రయత్నించినప్పటికీ, అవి ఇంకా తల్లిదండ్రులను పీడిస్తూనే ఉన్నాయి.

**EWS కోటా అమలులో విఫలం:**

RTE చట్టంలోని 25% EWS కోటాను చాలా ప్రైవేటు పాఠశాలలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదు. కొన్ని పాఠశాలలు కోటా సీట్లను తక్కువగా చూపుతూ, లేదా అడ్మిషన్ల ప్రక్రియను క్లిష్టతరం చేస్తూ ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నాయి. అడ్మిషన్లు లభించినప్పటికీ, EWS విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.

**అధిక ఫీజులు, దాచిన ఖర్చులు:**

క్యాపిటేషన్ ఫీజులు, స్క్రీనింగ్ పరీక్షలు చట్టవిరుద్ధం అయినప్పటికీ, చాలా ప్రైవేటు పాఠశాలలు వీటిని ఏదో ఒక రూపంలో వసూలు చేస్తున్నాయి. యూనిఫామ్, పుస్తకాలు, రవాణా, ఇతర అదనపు తరగతుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటూ తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయి. దీనిపై పర్యవేక్షణ, నియంత్రణ కొరవడింది.

మానిటరింగ్ లేకపోవడం: ప్రైవేటు పాఠశాలల నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షించడానికి, వాటిపై చర్యలు తీసుకోవడానికి తగినంత పటిష్టమైన యంత్రాంగం లేదు.

**ఇతర సవాళ్లు:**

పాఠశాలకు వెళ్ళని పిల్లలు: RTE చట్టం అమలులోకి వచ్చినప్పటికీ, ఇంకా లక్షల మంది పిల్లలు పాఠశాలకు వెళ్ళడం లేదు. బాల కార్మికులు, అనాథలు, ట్రాఫికింగ్‌కు గురైన పిల్లలు, వలస కార్మికుల పిల్లలు వంటి వారు విద్యకు దూరమవుతున్నారు.

**నాణ్యతపై దృష్టి లేకపోవడం: చట్టం ప్రవేశాలపై ఎక్కువ దృష్టి సారించి,**

బోధనా నాణ్యత, అభ్యసన ఫలితాలపై తగినంత శ్రద్ధ చూపలేదనే విమర్శ ఉంది. చాలా నివేదికలు (ASER నివేదికలు వంటివి) పిల్లల అభ్యసన స్థాయిలు ఆశించిన స్థాయిలో లేవని సూచిస్తున్నాయి.

**నో-డిటెన్షన్ పాలసీ:**

8వ తరగతి వరకు విద్యార్థులను ఫెయిల్ చేయకూడదనే నిబంధన (నో–డిటెన్షన్ పాలసీ) వల్ల విద్యార్థులలో, ఉపాధ్యాయులలో నిర్లక్ష్యం పెరిగి, అభ్యసన స్థాయిలు పడిపోయాయని విమర్శలు వచ్చాయి. దీనిని 2019లో సవరించి 5వ, 8వ తరగతులకు వార్షిక పరీక్షలను ప్రవేశపెట్టారు.

**అవగాహన లోపం:**

తల్లిదండ్రులు, ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల వారికి RTE చట్టం గురించి, వారి హక్కుల గురించి సరైన అవగాహన లేదు.

మార్పునకు తక్షణ కార్యాచరణ అవసరం

RTE చట్టం భారత విద్యా వ్యవస్థకు ఒక ముఖ్యమైన మైలురాయి అయినప్పటికీ, దాని ఆశయాలను పూర్తిగా నెరవేర్చడంలో అనేక ఆటంకాలు ఎదురయ్యాయి.

ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడటం, ప్రైవేటు పాఠశాలలు ఖరీదైనవిగా మారడం వల్ల సమాజంలో ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. డబ్బున్న వాళ్ళ పిల్లలు నాణ్యమైన విద్యను పొంది ఉన్నత స్థానాలకు చేరుకుంటే, పేదల పిల్లలు నాణ్యత లేని విద్యతో వెనుకబడిపోతున్నారు.

ఈ సంక్లిష్ట సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలు కనుగొనాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్యను అందించాలి. ఉపాధ్యాయులలో బాధ్యతను పెంపొందించాలి. ప్రైవేటు పాఠశాలల ఫీజులను నియంత్రించి, వాటి దోపిడీని అరికట్టాలి. ముఖ్యంగా, RTE చట్టం నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి. 25% EWS కోటాను నిజమైన అర్హులకు అందేలా చూడాలి.

అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. విద్యను కేవలం వ్యాపారంగా కాకుండా, ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కుగా గుర్తించి, ప్రభుత్వమే దాని బాధ్యతను పూర్తిస్థాయిలో తీసుకోవాలి. లేదంటే, భావితరాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది, దేశాభివృద్ధికి అది తీవ్ర ఆటంకంగా పరిణమిస్తుంది. "విద్యే నిజమైన ధనం" అని నమ్మే సమాజంలో, ఈ ధనం అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం అత్యవసరం.

**పరిష్కార మార్గాలు – ప్రభుత్వ జోక్యం అవసరం**

ఈ సంక్లిష్ట సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలు కనుగొనాలి.

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతం:**

మౌలిక వసతులైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, గ్రంథాలయాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు వంటివి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయాలి.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.

ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ అందించి, ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన కల్పించాలి.

బోధనలో నాణ్యతను పెంచడానికి ఆకర్షణీయమైన బోధనా సామగ్రిని అందుబాటులో ఉంచాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంచి, స్థానిక సంస్థల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి.

**ప్రైవేటు పాఠశాలల నియంత్రణ:**

ప్రైవేటు పాఠశాలల ఫీజులను నియంత్రించడానికి కఠినమైన చట్టాలు తీసుకురావాలి. ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి, వాటిని పారదర్శకంగా నిర్వహించాలి.

అదనపు వసూళ్లు, దాచిన ఖర్చులపై నిఘా ఉంచాలి. యూనిఫామ్, పుస్తకాల అమ్మకాలపై నియంత్రణ తీసుకురావాలి.

ప్రైవేటు పాఠశాలల్లో బోధనా నాణ్యతను పర్యవేక్షించడానికి స్వతంత్ర సంస్థలను ఏర్పాటు చేయాలి.

నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**విద్యను ప్రాథమిక హక్కుగా అమలు చేయడం:**

విద్యను కేవలం వ్యాపారంగా కాకుండా, ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కుగా గుర్తించి, ప్రభుత్వమే దాని బాధ్యతను పూర్తిస్థాయిలో తీసుకోవాలి.

అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేదంటే, భావితరాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది, దేశాభివృద్ధికి అది తీవ్ర ఆటంకంగా పరిణమిస్తుంది. "విద్యే నిజమైన ధనం" అని నమ్మే సమాజంలో, ఈ ధనం అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం అత్యవసరం.



అంబటి తిరుపతి గౌడ్,

# రియల్ ఆఫర్లను పట్టించుకోని జనాలు

హైదరాబాద్, జూన్ 12, ( వెలుతురు)



తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తబ్దుగా ఉన్నట్లు కనపడుతుంది. అనేక అధ్యయనాలు ఇవే చెబుతున్నాయి. అనేక కారణాలు రియల్ రంగంలో స్తబ్ధతకు కారణాలుగా చెబుతున్నారు. గతంలో ఫ్లాట్లు, ప్లాట్లు క్రయ విక్రయాలు జోరుగా జరిగేవి. కానీ కొన్ని రోజుల నుంచి అవి తగ్గుముఖం పట్టాయని రిజిస్ట్రేషన్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని అంటున్నారు. అదే సమయంలో బిల్డర్లు అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నారు. తక్కువ ధరలకే విక్రయిస్తామని చెబుతున్నప్పటికీ కొనుగోలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుంది. మరీ నెల రోజుల నుంచి అంటే మే నెలలో రియల్ రంగం మరింత దిగజారిపోయిందని రియల్ రంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో పరిణామాలే... ఇందుకు ప్రధాన కారణం అమెరికాలో జరుగుతున్న పరిణామాలు అని చెప్పాలి. ఈ ఏడాది జనవరి నుంచి డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన అనుసరిస్తున్న విధానాలు రియల్ రంగంపై ప్రభావం చూపుతున్నాయంటున్నారు. అమెరికాకు వెళ్లి డాలర్లు సంపాదించి తమ తల్లిదండ్రులకు ఇళ్లు కానీ, ఇంటి స్థలాలను కాని కొనుగోలు చేసి పెట్టేవారు. అవి భవిష్యత్ లో తమకు స్థిరాస్థిగా ఉంటుందని ఆశపడేవారు. కానీ గత కొన్ని రోజుల నుంచి డాలర్ డ్రీమ్స్ కరిగిపోతుంది. చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయడం పై నిషేధం విధించిన ట్రంప్ అమెరికా ఫస్ట్ అనే నినాదాన్ని అందుకోవడంతో అక్కడ ఉద్యోగాలకు కూడా భద్రత లేకుండా పోయింది దీంతో రియల్ రంగంపై పెట్టుబడి పెట్టే వారు చాలా వరకూ తగ్గారని చెబుతున్నారు. హైదరాబాద్ చుట్టు పక్కల అనేక వెంచర్లుభారీగా వెలిశాయి. కమ్యునిటీ అపార్ట్ మెంట్లను ముందుగానే నిర్మించి రెడీ టు ఆక్యుపై అన్న నినాదంతో బిల్డర్లు రియల్ రంగానికి ఊపు తెద్దామని భావించారు. హైడ్రా కూల్చివేతలతో కొంత తగ్గినప్పటికీ అన్ని అనుమతులను న్యాయవాదులతో పరిశీలించిన తర్వాత కొనుగోలు చేసేవారు. కానీ మే నెల నుంచి మాత్రం తక్కువ ధరకు ఇస్తామన్న అపార్ట్ మెంట్ లో ఫ్లాట్లు కొనేవారు లేకుండా పోయారని, చదరపు గజంపై వెయ్యి నుంచి రెండు వేల రూపాయలు తగ్గించినా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం లేదని రియల్ వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడ ఉన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా తమ ఉద్యోగంలో భద్రత లేని కారణంగా హౌసింగ్ పై పెట్టుబడి పెట్టేకన్నా, వేరే ప్రత్యామ్నాయం వైపు చూస్తుండటంతో రియల్ రంగం నేల చూపులు చూస్తుంది.

# వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి కేజీబీవీ పాఠశాల ను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్..





**సిద్దిపేట జూన్12( వెలుతురు):**
అనంతరం తరగతి గదుల్లోకి వెళ్ళి విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.. ప్రభుత్వం విద్య కోసం అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచిదని తెలిపారు ఈ పోటీ ప్రపంచంలో లక్ష్యాన్ని నిర్దేశించుకొన్ని్నాన్ని సంపాదించాలని తెలిపారు.. విద్యార్థులకు ఏ ఏ ఆటలు ఆడుతున్నారని ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన ఆహారం అందిస్తుందని సూచించారు.. స్కూల్ లో అల్పాహారం, భోజనం ఎలా ఉంది, పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో నియామకాలు చేపడుతున్నామని సైన్స్ ఇన్నోవేటివ్, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చెందుతూ, చదువుల్లోనే కాకుండా క్రీడలు, పాఠ్యాంశ అనుబంధ అంశాల పై దృష్టి సారించాలని సూచించారు.. విద్యార్థులకు మాట్లాడే స్కిల్స్, డ్రాఫ్టింగ్ స్కిల్స్, ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు ఎదుర్కొనేందుకు ఏం చేయాలనే సమయస్ఫూర్తి ప్రదర్శించాలి.. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, డీఈవో శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారులు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ విద్య వ్యవస్థలో మార్పు రావాలని 2009-14 మధ్య కస్తూర్బా పాఠశాల & మండలానికి ఒక మోడల్ స్కూల్ లు ఏర్పాటు చేసుకున్నాం,ప్రభుత్వం పక్షాన ఈరోజు విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా దాదాపు 25 వేల పాఠశాలలు ప్రారంభం అయ్యాయి, పాఠశాల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వం పక్షాన శుభాకాంక్షలు, వారందరికీ భవిషత్ అంతా మంచి జరగాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా, పాఠశాలలకు ప్రభుత్వం తరుపున మౌలిక సదుపాయాలు, పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నాం, ప్రభుత్వం డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచాం, నూతన అధ్యాపకుల నియామకాలు & బదిలీలు ప్రమోషన్లు అందించాం, పిల్లలు మీపై విశ్వాసం ఉంచి పాఠశాలలకు వస్తున్నారు, పిల్లల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి బాగా కష్టపడండీ, తల్లిదండ్రులతో పాటు మాతృదేవో బావ పితృదేవో భవ ఆచార్య దేవో భవ అని మేము అంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి



వచ్చాం.. ముఖ్యమంత్రి గారితో సహా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కృషి చేస్తున్నారు, ప్రభుత్వ పాఠశాలలకు పునర్వైభవం రావాలి, ఎడ్యుకేషన్ మీ బాధ్యత,మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది, పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదవాలి, మంచిగా రాయగలిగే శక్తి, మాట్లాడగలిగే శక్తి ఇవ్వాలి,

## తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి కార్యాలయం, హైదరాబాద్ జిల్లా

**ప్రకటన**

ప్రకటన నం: 3179/E1/ DMHO/HYD/2025 తేదీ: 11.06.2025

అర్హత కలిగిన అభ్యర్థుల నుండి తాత్కాలిక, కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించుటకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (DMHO) Hyderabad గారి ఆధీనంలో ఖాళీగా ఉన్న ఈ క్రింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. ఈ నియామకం ఒక సంవత్సరం పాటు లేదా అవసరం ముగిసేంతవరకు, ఏది ముందైతే అది వర్తిస్తుంది.

ఖాళీల వివరాలు:

క్ర.సంఖ్య ఉద్యోగం పేరు (బహుళ జోన్-II) పోస్టుల సంఖ్య (ఇది/తగ్గే అవకాశం ఉంది) అర్హత వేతనం (నెలకు)

1 వైద్యాధికారి (బస్తీ దవాఖానా) పోస్టుల సంఖ్య(15 )భారత వైద్య మండలి చట్టం, 1956 (తదనంతర మార్పులతో సహా)లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం MBBS డిగ్రీ కలిగి ఉండి మరియు తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండవలెను. వేతనము ?52,000/-

2 వైద్యాధికారి (పాలియేటివ్ కేర్ సెంటర్) పోస్టులు 02, పై విధంగా MBBS డిగ్రీ మరియు TS మెడికల్ కౌన్సిల్ నమోదు. వేతనము ?52,000/-

3 మానసిక వైద్యుడు (Psychiatrist) పోస్టుల సంఖ్య 01, M D Psychiatry / Diploma in Psychiatry మరియు సంబంధిత బోర్డు/కౌన్సిల్ నుండి TS రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి. వేతనము?1,30,000/-

దరఖాస్తు విధానం:

ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు ఫారాన్ని జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుండి www.hyderabad.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన సర్టిఫికెట్స్ (స్వయంగా సంతకం చేసిన ఫోటోపత్రములతో పాటు) డీఎంహెచ్‌ఓ కార్యాలయం, 4వ అంతస్తు, జిహెచ్ఎంసి భవనం, ప్యాట్నీ, సికింద్రాబాద్ నందు కార్యాలయ సమయంలో (ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు) 12-06-2025 నుండి 16-06-2025 మధ్య సమర్పించవలెను.

16-06-2025 సాయంత్రం 4:00 గంటల తరువాత వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనబడవు.

రిజిస్ట్రేషన్ ఫీజు:

అభ్యర్థులు Dist Health & family welfare society , హైదరాబాద్ పేరున ఏదైనా జాతీయ బ్యాంకు ద్వారా ?500/- డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించవలెను.

Sd/-
**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి, హైదరాబాద్ జిల్లా**
Sd/-
**కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, హైదరాబాద్ జిల్లా**

# కెసిఆర్ వెంట్రుకలు పీకాల్సిన అవసరం రేవంత్ రెడ్డికి లేదు



**వెలుతురు న్యూస్ , అమ్రాబాద్ జూన్ 12:**
బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వెంట్రుకలు కూడా పీకలేదు అని ప్రెస్ మీట్ లో మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ గాలిలో గెలిచి మంత్రి అయిన కేటీఆర్ మీరు అమెరికాలో హొటల్స్ లో పనిచేస్తున్నప్పుడు ఏం పని చేశావు మాకు తెలియదు కానీ ఇక్కడైతే రేవంత్ రెడ్డికి వెంట్రుకలు పీకే పనిలేదు ఆయన ప్రజా సంక్షేమం కోసం నిరంతరం రోజుకు 18 గంటలు పని చేస్తున్నాడు జాతీయ పార్టీ కాబట్టి అవసరం అనుకుంటే ఢిల్లీ సూచనలు కూడా తీసుకొని దేశానికి అవసరం వచ్చే అన్ని పనులు చేస్తున్నాడు. మీరు ఖాళీగా ఉన్నారు కేసీఆర్ గానీ కేటీఆర్ గానీ ఏం పని లేకుండా ఉన్నారు. మరి మీరు మీ నాన్నగారికి అసలే వెంట్రుకలు లేవు ఏం పీకుతారో పీక్కోండి మీ ఇష్టం కానీ వెంట్రుకలు పీకే పని మా ముఖ్యమంత్రి కి లేదని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంభు వెంకటరమణ అమ్రాబాద్ మండలం మనూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన ఘాటుగా విమర్శించారు. ఒక ఉన్నత పదవులు అనుభవించిన కేటీఆర్ భాష మార్చుకోవాలి మాట్లాడేది నేర్చుకోవాలి పత్రికల వారితో మాట్లాడింది మన ఇంట్లో మాట్లాడుకున్నవి భాష వేరే ఉండాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు సూచనల కై మాది జాతీయ పార్టీ కాబట్టి ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలతో సలహాలు సూచనలు తెలుసుకొని రావడం తప్పు కాదు. కానీ ఫార్మ్ హౌస్ లో ఉండి పరిపాలన సాగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మేము ఏమనాలి. ప్రజలు మొత్తం గమనిస్తూనే ఉన్నారు. ఇకనైనా భాష సరళి మార్చుకుంటే ఈసారి ఎలక్షన్లో మీ బి.ఆర్.ఎస్ పార్టీ కి డిపాజిట్లు కూడా దక్కవు మీరు భాషా మార్చుకోండి అని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పంబలి బుచ్చయ్య, జూలరి సత్యనారాయణ, మాజీ మండల కోఆప్షన్ నెంబర్ ఎండి రహీం, మాజీ ఎంపిటిసి శివాజీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కొండపల్లి వెంకటయ్య, బొంత కర్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

● కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 12:**
గురువారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అందరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

# హిమాయత్ నగర్ డివిజన్ లో బడిబాట కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 12:**
గురువారం రోజున వేసవి సెలవుల తర్వాత ఉన్న ప్రారంభమైన స్కూల్ లలో బడిబాట కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్లోని హైదర్గూడా లో ఉన్న సెంట్ పీటర్స్ గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ మరియు యూనిఫామ్ లను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అయిన ఆనంద్ కిషోర్, హెడ్ మిస్సెస్ సరిత, టీచర్లు మమత, కే. లత, ఉజమా, సౌజన్య మరియు కాంగ్రెస్ మహిళ నాయకులు బిందియా, సుజాత, కాంగ్రెస్ నాయకులు జైస్వాల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ, ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను చేపట్టి పూర్తిచేస్తాం

\- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 12:**
గురువారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 22వ వార్డుకు చెందిన డ్రీమ్ వ్యాలీ, ఇందిరమ్మ కాలనీ ఫేస్ - 1, గ్రీన్ పార్క్ కాలనీవాసులు మాజీ వార్డు సభ్యులు సంధ్యా హనుమంతరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి ఆయా కాలనీలలో మాలిక వసతులు అన్ని దాదాపు పూర్తయ్యాయని, అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్డు నిర్మాణం, డ్రీమ్ వ్యాలీ నుంచి ఔటర్ రింగ్ రోడ్డుకు లింక్ రోడ్డు ఏర్పాటు, ఇందిరమ్మ కాలనీ ఫేస్ - 1 లో మంచినీటి స్టోరేజ్ కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర శివారు మున్సిపాలిటీ లైన దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరిగిందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకేమైనా పనులు మిగిలిపోయి ఉంటే త్వరలోనే చేపట్టి పూర్తి చేస్తామన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే గారు మౌలిక వసతులైన సిసి రోడ్డు, వాటర్ ట్యాంక్, లింకు రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

# డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

● ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు



**అహ్మదాబాద్,జూన్12( వెలుతురు):**
గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

# “బియాండ్ ది బ్రష్” చిత్రకళ ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

● రవీంద్రభారతిలో 22 నుంచి 24 వరకు ఆర్ట్ ఎగ్జిబిషన్



**వెలుతురు, కల్చరల్ 12జూన్:**
పికాసో ది స్కూల్ అఫ్ ఆర్ట్స్ నిర్వహించే “బియాండ్ ది బ్రష్” చిత్రకళ ప్రదర్శన పోస్టర్ ను తెలం గాణ రాష్ట్ర భాషా సాంస్కృతి శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరి కృష్ణ రవీంద్ర భారతిలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిత్రలేఖనం అనేది అటు అద్భుతమైన కళ అని పేర్కొ న్నారు. పికాసో ది స్కూల్ అఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు అనేక చిత్రకళ ప్రదర్శన రవీంద్రభా రతిలో ప్రదర్శించారని వివరించా రు. పికాసో ది స్కూల్ అఫ్ ఆర్ట్స్ అనేకమంది విద్యార్థులు శిక్షణను ఇవ్వడం సంతోషదాయ కమన్నా రు. పికాసో ద స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బైరు రమేష్ మాట్లాడుతూ.. ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు బియాండ్ ది బ్రష్” ఆర్ట్ ఎగ్జిబిషన్ ను ప్రదర్శి స్తున్నట్లు తెలిపారు. చిత్రకళ అభి మానులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రదర్శనను తిలకిం చాలని కో రారు. ఈ కార్యక్రమంలో టీచర్ శిరీ ష, ఆర్ట్ రైటర్ ఎం.పూజ మాధురి, శివ, పద్మావతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రీమ్స్ స్కూల్ కి నూతన ప్రవేశాల జోరు...

● భారీగా కొనసాగుతున్న అడ్మిషన్లు...

**వెలుతురు, హైదరాబాద్ 12జూన్:**



అంబర్ పేటలోని డ్రీమ్స్ కిడ్స్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అడ్మిషన్ల సంఖ్య భారీగా పెరిగిపో తుంది. 2025-2026 విద్యా సంవ త్సరానికి కొత్తగా స్కూళ్లలో చేరను న్న విద్యార్థులు అధికంగా అడ్మిష న్లు వస్తున్నాయని స్కూల్ ప్రిన్సి పాల్ వేణుగోపాల్, కరస్పాండెంట్ సంతోషి లక్ష్మీ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. నర్స రీ నుండి 8వతరగతి వరకు తరగ తులు కొనసాగుతున్నాయని అన్నారు. అనుభవజ్ఞులతో విద్యా బోధన అందించడం జరుగుతుం దని పేర్కొన్నారు. ఇప్పటికే అడ్మిష న్లు ప్రారంభమయ్యాయని, పరిమి త సీట్లు ఉన్నాయని, పూర్తి వివరా లకు సెల్ : 9959652692, 9848505391లో సంప్రదించాలని సూచించారు.

# ఇదొక ఘోర విషాద ఘటన

● సంతాపం ప్రకటించిన విదేశాంగ శాఖ



**అహ్మదాబాద్,జూన్12( వెలుతురు):**
అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు- వెల్లడించింది. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టంపై ఇప్పుడు కచ్చితమైన అంచనాకు రాలేమని, పూర్తి వివరాలకు మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# కందిపప్పు సేకరణ గడువు 15 రోజులు పొడిగింపు

**అమరావతి,జూన్12( వెలుతురు):**
రాష్ట్ర రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


https://epaper.velthuru.com

వెలుతురు




# హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు

హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు– ఇతర దేశాల్లో –టె–క్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు– జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట.దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు– మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.




## 'కాంతార' బ్యూటీకి తెలుగు తెర కలిసొచ్చేనా?

కన్నడ నుంచి ఎప్పటికప్పుడు తెలుగు తెరపైకి హీరోయిన్స్ ఎంట్రీ ఇస్తూనే ఉన్నారు. తమ గ్లామర్ తో .. నటనతో ఇక్కడ దూసుకుపోతూనే ఉన్నారు. సౌందర్య తరువాత కూడా చాలామంది కన్నడ భామలు టాలీవుడ్ కి వచ్చారు. టాలెంటుతో పాటు కొంతమందికి అదృష్టం కూడా తోడు కావడంతో తమ జోరును కొనసాగిస్తున్నారు. అలా ఈ మధ్యలో కన్నడ నుంచి వచ్చిన రష్మిక, ఒక రేంజ్ లో తన సత్తా చాటుతోంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి కూడా కొంతకాలంగా పాన్ ఇండియా సినిమాలు పరిగెడుతున్నాయి. దాంతో ఆయా సినిమాలలోని హీరోయిన్స్ కి కూడా మిగతా భాషల నుంచి ఆఫర్స్ రావడం మొదలైంది. అలా కన్నడ వైపు నుంచి వచ్చిన 'కేజీఎఫ్' ద్వారా శ్రీనిధి శెట్టి .. 'కాంతార' ద్వారా సంయుక్తా మీనన్ ప్రేక్షకులను అలరించారు. ఈ బ్యూటీలను టాలీవుడ్ కి పరిచయం చేయడానికి ఇక్కడి మేకర్స్ గట్టిగానే ప్రయత్నాలు చేస్తూ వెళ్లారు. మొత్తానికి 'హిట్ 3' సినిమాతో శ్రీనిధి శెట్టి టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. తన ఆకర్షణీయమైన రూపంతో ఇక్కడి ప్రేక్షకులను అలరించింది. ఈ నేపథ్యంలోనే సప్తమీ గౌడ కూడా 'తమ్ముడు' సినిమాతో నితిన్ సరసన మెరవనుంది. 'కాంతార' సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ సుందరి, తెలుగు తెరపై ఎప్పుడు కనిపిస్తుందా అని ఇక్కడి ఫ్యాన్స్ వెయిట్ చేశారు. వాళ్ల ముచ్చట 'తమ్ముడు'తో తీరనుంది. జులై 4న ఈ సినిమా విడుదలవుతోంది. ఈ సినిమాతో సప్తమి ఇక్కడ గట్టి హిట్టే కొడుతుందేమో చూడాలి మరి.

## సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం

### ప్రమాదంపై హీరో నిఖిల్

మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుధశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్క్‌లు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.



# శ్రీవారి భక్తి పారవశ్యంలో సురేఖావాణి

సీనియర్ నటి సురేఖా వాణి ఇటీవల ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. అందులో ఆమె తన చేతిపై గోవింద నామాలు, శ్రీవారి పాదాల టాటూను చేయించుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఈ వీడియో పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. టాటూ వేయించుకునే సమయంలో సురేఖా వాణి చేసిన ఎక్స్‌ప్రెషన్లు, అరుపులపై కొంతమంది నెటిజన్లు 'ఇది భక్తి చూపించడమా?' అని 'ఈ భక్తి కన్నా, వీడియోల కోసం చేసే డ్రామా ఎక్కువగా కనిపిస్తుంది' అని విమర్శిస్తున్నారు. మరి కొందరు 'దేవుడితో ఇలా ఆటలు అడటం సరైన పద్ధతి కాదు' అంటూ సలహాలు కూడా ఇస్తున్నారు. మరి కొంత మంది మద్దతుగా స్పందిస్తూ.. ' ప్రతీ ఒక్కరికీ తమ భక్తిని వ్యక్తపరచడానికి వారి ఓ రీతి ఉంటు–ంది, ఇది ఆమె వ్యక్తిగత అభిమానం మాత్రమే.. తక్కువచేసి మాట్లాడడం తగదు' అంటూ కామెంట్‌లు చేస్తున్నారు. మొత్తానికి, సురేఖా వాణి టాటూ వీడియో తో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నార్మల్ గానే ముందు నుండి కూడా సురేఖా వాణి తన కూతురు సుప్రితల మీద నెటిజన్లు ఎప్పుడూ నెగెటివ్ కామెంట్స్ చేస్తూనే ఉంటారు. ప్రతి విషయంలో వారిద్దరినీ ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. వెకేషన్‌లకు వెళ్లినా, పొట్టి బట్టలు ధరించినా, పార్టీలు చేసుకున్నా, పబ్బుల్లో కనిపించిన ఇలా ప్రతి విషయంలో ఈ తల్లీకూతుళ్లను నెటిజన్లు ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. ఇప్పుడు ఈ టాటూ వీడియో తో మరోసారి వైరల్ అవుతున్నారు.





# వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

### అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ

ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడింది. ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ– కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు– ఇండస్ట్రీలోను, ఇటు– ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ ÷–టస్టైల్‌లో వినోదం, భావోద్వేగం, క్లాస్–మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు– సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ–వల ఒక సినిమాతో రీఎంట్రీ– ఇవ్వనున్నట్లు– ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు–న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.



## బెంగాల్ ఫైల్స్ టీజర్ విడుదల

'ది కశ్మీర్ ఫైల్స్'తో 1990లలో జమ్మూ–కశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటును కళ్లకు కట్టేలా చూపించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఆయన రూపొందించిన తాజా చిత్రం 'ది బెంగాల్ ఫైల్స్'. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒకవేళ మిమ్మల్ని కశ్మీర్ కనుక బాధపెట్టి ఉంటే.. బెంగాల్ మిమ్మల్ని వెంటాడుతుందని టీమ్ పేర్కొంది. బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న నాటి సమస్యలను దర్శకుడు ఈ సినిమాతో వెండితెరపైకి తీసుకువచ్చినట్లు– అనిపిస్తోంది. టీజర్‌లోని సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకుల హృదయాలను కదిలించేలా ఉన్నాయి. సెప్టెంబర్ 5న ఈ సినిమా విడుదల కానుంది.




# గోపీచంద్ పుట్టినరోజు.. కొత్త మూవీ గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు– సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై –టె–క్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి ÷–టస్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.



# విద్యార్థుల భవిత ఉన్నతంగా తీర్చిదిద్దాలి

- కాస్మటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్ లోకి విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, వసతి అందించాలి
- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలి
- నాలుగు నెలల అద్దె బాకాయిలు విడుదల
- బీసీ సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్ వెలుతురు జూన్ 12:**
విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సూచించారు. 2025-26 విద్యాసంవత్సరం బుధవారం నుంచి పునఃప్రారంభం కావడంతో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాల విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో, విద్యాబోధనలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని మంత్రి గారు పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవితవ్యం కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు. రాష్ట్రం, దేశం గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రేపటి భవిష్యత్ నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, బీసీ సంక్షేమ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగునెలల అద్దె బకాయిలు విడుదల చేసింది. భవనాల యజమానులతో సంప్రదించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో పరిశుభ్రత పాటించాలని, దోమల నుంచి రక్షణ కోసం నెట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, వసతి సామాగ్రి వెంటనే అందించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారులు నెలవారీ రిపోర్ట్స్ తెప్పించుకోవాలని, ప్రయత్న లోపాలు లేకుండా విద్యార్థులకు విద్య, వసతులు అందించాలన్నారు. ప్రభుత్వ పరంగా మౌలికసదుపాయాలు కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు విద్యార్థులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధింత ప్రిన్సిపాల్, వార్డెన్ ల దృష్టికి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసకోవాలని ఆయన అన్నారు. సరైన సదుపాయాలు లేని పాఠశాలను గుర్తించి వాటిని చక్కదిద్దే ప్రయత్నం చేయాలి. కిచెన్, వాటర్ ట్యాంక్ లు, మరుగుదొడ్డులు, బాత్ రూంలు, పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తచెదారం తొలగించాలి. వసతి సదుపాయాలు సమగ్రంగా అందేలా చూడాలి. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వారి కాస్మటిక్ చార్జీలు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఇందుకు సంబంధించి విద్యార్థులందరికీ బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యబోధనలో నాణ్యమైన ప్రమాణాలు పాటించాలి. ప్రతి విద్యార్థికి అన్ని సదుపాయాలు అందించి సంస్థ గర్వపడేలా వారి ఉన్నతి ఉండాలి. అన్ని విషయాలను కూలంకుషంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి నెలవారి ఆరోగ్య పట్టికను సిద్ధం చేయాలి. ప్రతినెలా ఎత్తు, బరువు నమోదు చేయాలి. అకడమిక్ వ్యవస్థను పటిష్టం చేయాలి. నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేయాలి.రాష్ట్రస్థాయిలో పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో బీసీ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఫస్ట్ ప్లేస్ లో ఉండాలి. ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ లో అకడమిక్ ప్రొఫెల్ తయారు చేయాలి. పదోతరగతి విద్యార్థి 8,9 తరగతల్లో వారి సబ్జెక్ వారి మార్కులు పరిగణనలోకి తీసుకుని, ఏ సబ్జెక్ లోనైనా వెనుకబడి ఉంటే ఆ సబ్జెక్ లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మంచి ఫలితాలు సాధిచడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతినెలా ఆర్ సి వోలు, డిబిసిడివో లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజెపి సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీ లు తిరుపతి, మద్దిలేటి, ఎంబిసి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇవో అలౌక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జెడి ఇందిర తదితర ఉన్నతాధికారులు, ఆర్ సి వోలు, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్లు పాల్గొన్నారు.

## చంద్రాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

- 15న కలిసేందుకు అపాయింట్‌మెంట్



**అమరావతి,జూన్12( వెలుతురు):**
టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు- సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు- తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే పక్రియకు పవన్ కళ్యాణ్ సారధ్యం వహించనున్నట్లు- సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పబ్‌లో హంగామా..నటి కల్పికపై కేసు నమోదు



**హైదరాబాద్,జూన్12(వెలుతురు):**
ప్రిజం పబ్ లో నానా హంగామా చేసిన నటి కల్పిక పైన పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 29న, రాత్రి సమయంలో పబ్‌కి వెళ్లిన కల్పిక అక్కడి సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి సమయంలో పబ్బులో తనకు కాంప్లిమెంటరీ కావాలని హంగామా చేయడంతో, అక్కడికి పోలీసులు వచ్చారు. పోలీసుల పైన కూడా కల్పిక దురుసుగా వ్యవహరించారు. అంతేకాకుండా పబ్బులో ప్లేట్లు గ్లాసులుతో పాటు ఫర్నిచర్‌ని కూడా కల్పిక ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును విచారించిన అనంతరం కోర్టు అనుమతి తో పోలీసులు నటి కల్పికపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది. సినీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న కల్పికపై ఇటువంటి ఆరోపణలు రావడంతో సినీ వర్గాల్లో కలకలం రేగింది.

## చిత్రపరిశ్రమలో మరో విషాదం

- నిర్మాత కె. మహేంద్ర మృతి



**గుంటూరు,జూన్12( వెలుతురు):**
ప్రముఖ దర్శకుడు ఏఎస్ రవి కుమార్ మృతిని మరిచిపోకముందే టాలీవుడ్ ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్ నిర్మాతగా, ఏఏ ఆర్ట్స్ అధినేతగా పేరు గాంచిన కె. మహేంద్ర (79) బుధవారం అర్ధరాత్రి కన్నుమూయడంతో ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కె. మహేంద్ర మరణవార్తతో పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కే మహేంద్ర పూర్తి పేరు కావూరి మహేంద్ర కాగా, ఆయన స్వస్థలం గుంటూరు. ఫిబ్రవరి 4, 1946లో జన్మించారు. దర్శకుడు కావాలని అనుకున్నారు. సీనియర్ దర్శకులు కే ప్రత్యగాత్మ, కే హేమాంభరధర రావు దగ్గర దర్శకత్వ శాఖలో పని చేశారు. ప్రొడక్షన్ కంట్రోలర్ కింద పలు చిత్రాలకు ఆయన సేవలు అందించారు. 'ప్రేమించి పెళ్లి చేసుకో (1977) చిత్రం సినిమాతో నిర్మాతగా మారారు. ఆ తర్వాత 'ఏది పుణ్యం? ఏది పాపం?', 'ఆరని మంటలు', 'తోడు దొంగలు', 'బందిపోటు-రుద్రమ్మ', 'ఎదురలేని మొనగాడు', 'ఢాకూరాణి', ప్రచండ భైరవి', 'కనకదుర్గ వ్రత మహాత్మ్యం' తదితర చిత్రాలు మహేంద్ర నిర్మించారు. శ్రీహరిని హీరోగా పరిచయం చేస్తూ 'పోలీస్' చిత్రం నిర్మించిన ఆయన మళ్లీ శ్రీహరితోనే 'దేవా' సినిమాను నిర్మించారు. మహేంద్రకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుమార్తెను మాదాల రవి వివాహం చేసుకున్నారు. కొద్దికాలం క్రితమే మహేంద్ర తనయుడు జీతు మరణించాడు. కాజల్ అగర్వాల్ తెలుగు తెరకు పరిచయమైన నందమూరి కళ్యాణ్ రామ్ - దర్శకుడు తేజల 'లక్ష్మీ కళ్యాణం' నిర్మించింది మహేంద్రనే. యాంగ్రీ స్టార్ రాజశేఖర్ హీరోగా 'అర్జున్', ఊహ నటించిన 'ప్రేమ లేని పుట్టిల్లు', కరోనాకు ముందు పోసాని కృష్ణమురళి నటించిన 'దేశముదుర్లు' సినిమాలు కూడా మహేంద్ర కూడా ఈయన నిర్మాణంలో రూపొందినవే.. రాజశేఖర్ నటించిన 'అర్జునా' సినిమా ఇంకా విడుదల కాలేదు. అయితే కుమారుడి మరణం మహేంద్రను మానసికంగా కుంగదీసిందని సన్నిహితుల సమాచారం.

# చట్టం ముందు అందరూ సమానులే

## కాళేశ్వరం కమిషన్ ముందు కెసిఆర్ హాజరుపై కోదండరామ్



**హైదరాబాద్,జూన్12( వెలుతురు):**
చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రజా సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్లే కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరయ్యారని ఎమెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆయన హయాంలో రూ.లక్ష కోట్లు- వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, ఈ నేపథ్యంలో కేసీఆర్ విచారణకు హాజరైనందుకు కొందరు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం పార్టీ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్ జయంశంకర్, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పు చేస్తే చట్టం ముందు ఎవరైనా నిలబడి సమాధానం చెప్పాల్సిందేనన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం కూలిపోయి, అప్పులు మాత్రం మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఎదుట కేసీఆర్ నిజాలు చెబితే బాగుంటు-ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వింటు-ందని, కేసీఆర్ పాలనలో అలాంటి అవకాశమే లేదన్నారు. రానున్న కాలంలో తెలంగాణ జనసమితిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేశ్, పల్లె వినయ్, నగర ప్రధాన కార్యదర్శి రాంచందర్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి పుష్పలతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విమాన దుర్ఘటన మహా విషాదం

- ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
- దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
- కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**అహ్మదాబాద్,జూన్ 12( వెలుతురు):**
అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగొనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం
- ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు
- టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల






**అహ్మదాబాద్,జూన్ 12( వెలుతురు):**
అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పుడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com